ప్రజాశక్తి

మంగళవారం 5 సెప్టెంబర్ | పేజీలు 12

తూర్పుగోదావరి | కాకినాడ | కోనసీమ

రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకుల ధర్నా

కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం శ్రేణులు

భారాలు మోపేందుకు పోటాపోటీ...

- మోడీ, జగన్ ప్రభుత్వాలపై సిపిఎం విమర్శ
- ప్రజావ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ధర్నాలు

ప్రజలపై భారాలు మోపేందుకు మోడీ, జగన్ ప్రభుత్వాలు పోటీపడుతున్నాయని సిపిఎం నాయకులు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రాలు సోమవారం ధర్నాలు నిర్వహించారు. విద్యుత్, పెట్రో ఛార్జీలు తగ్గించాలని, నిత్యావసర, కూరగాయల ధరలను నియంత్రించాలని నినదించారు. అధికారులకు వినతిపత్రాలను అందించారు.

వార్తలు లోపలపేజీల్లో...

అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
సెక్రటరీ & కరస్పాండెంట్

ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

గాయత్రి విద్యా సంస్థలు

గాయత్రి ఇంగ్లీషు మీడియం స్కూల్	గాయత్రి దేవి జూనియర్ కాలేజ్	సృజన ఇంగ్లీషు మీడియం స్కూల్
కానవరం, రాజానగరం మండలం	కానవరం, రాజానగరం మండలం	పంచాయితీ దగ్గర, కోరుకొండ
Nursery to X	M.P.C., Bi.P.C., C.E.C., M.E.C.	Nursery to X
ఫోన్: 81434 38343	ఫోన్: 81434 38343	ఫోన్: 95422 47111, 95422 37111

గురుపూజోత్సవ శుభాకాంక్షలు

అధ్యాపక వృత్తికి వన్నె తెచ్చి దేశంలో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా
ఆ మహనీయుని స్ఫూర్తితో ఉపాధ్యాయులందరూ ముందుకు వెళ్ళాలని ఆకాంక్షిస్తూ...
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - ఐ.పోలవరం మండలం

ఉందుర్తి వీర వెంకట్రావు STU జిల్లా అభయ్ కో-కన్వీనర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మరియు మహిళా జూనియర్ కాలేజ్, జి.వేమవరం	**వీధి సురేష్‌బాబు** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఐ.పోలవరం
వాకపల్లి బి.కె.వి.యస్.శాస్త్రి NCC ఆఫీసర్ మరియు ప్రధానోపాధ్యాయులు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల పితానివారిపాలెం, మురమళ్ళ	**జి.ఎల్.ఎస్.కుమార్ రాజు** సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల పితానివారిపాలెం, మురమళ్ళ
సిహెచ్.కృష్ణార్జున ప్రధానోపాధ్యాయులు మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎదుర్లంక	**కె.వెంకటాచార్య** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వడ్డి చెరువు, పాత ఇంజరం
పడమటి ఏడుకొండలు మండల ఐక్య ఉపాధ్యాయ పత్రిక బాధ్యులు UTF మాజీ మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల జి.జగ్గంపేట, గుత్తెనదీవి	**వి.విజయలక్ష్మి** UTF మండల మహిళ అధ్యక్షురాలు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఎర్రగరవు, జి.మూలపొలం
చింతపల్లి వి.వెంకన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల టి.కొత్తపల్లి	**కొమ్మన జనార్ధనరావు** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల జి.మూలపొలం

మండల ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను
ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి నిరంతరం
కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జి.పి.అగ్రహారం, రోళ్ళపాలెం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** ఇమ్మిడివరప్పాడు సిహెచ్.ఎస్.వి.జి.ఎన్.మణి - హెచ్.ఎం.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చిందాడగరువు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** రోళ్ళపాలెం ఎన్.శ్రీనివాస్- హెచ్.ఎం., జి.సూర్యకుమారి-ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల కందేరివారిపేట, H.O: చిందాడ గరువు నల్లా వెంకటరమణ- హెచ్.ఎం.,	**మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల** తాండవపల్లి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల సవరప్పాలెం ఎల్.వి.ఎల్.ప్రమీలాదేవి-హెచ్.ఎం.,	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** ఉప్పు చెరువు గట్టు, వన్నె చింతలపూడి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల గుర్వింతగుంట-1, సమనస ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయురాలు	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** మెండువారిపేట, కామనగరువు వి.సుజాత - హెచ్.ఎం.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల గుర్వింతగుంట-2, సమనస ప్రధానోపాధ్యాయురాలు	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** నెం.1 రంగాపురం (పెదపేట), సమనస ఎం.ఉమారాజరాజేశ్వరి-హెచ్.ఎం., సి.ప్రసన్నలక్ష్మి-ఎస్.జి.టి.,
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, వన్నె చింతలపూడి (సమనస) జి.నాగ సత్యనారాయణ, రాజపత్ర ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** నెం.2 రంగాపురం, బాబూనగర్, సమనస ఎస్.వరలక్ష్మి-హెచ్.ఎం., ఎండి.ఆసిఫ్ హుస్సేన్-ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల రంగాపురం మెయిన్, సమనస జి.అశోక్‌కుమార్, హెచ్.ఎం., ఎ.బి.డి.సత్యవాణి, ఎస్.జి.టి.,	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** ఆర్.ఆర్.నగర్, ఈదరపల్లి కె.ఎమ్.నాగశ్రీ, హెచ్.ఎం., ఎమ్.కోటేశ్వరి, ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల మెట్ల రాంజీ కాలనీ, నడిపూడి కె.సోనీకుమార్ - హెచ్.ఎం.,	**మండల ప్రజాపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల** ఈదరపల్లి, హెచ్.డి., బి.సత్యరామప్రసాద్, పి.ఎస్. హెచ్.ఎం., బి.నాగమణి - ఎస్.జి.టి., జె.పద్మావతి - ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల భట్లపాలెం, ఇందుపల్లి కె.వి.ఎన్.గౌడ్-హెచ్.ఎం., పి.నాగభాను - ఎస్.జి.టి.,	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** పితానివారిపాలెం, కరకాయపేట, కామనగరువు ఎ.వి.సత్యప్రియ-హెచ్.ఎం., ఎ.రోజారాణి - ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల భట్నవిల్లి మెయిన్ ఎ.త్రిమూర్తులు-హెచ్.ఎం., డి.శ్రీనివాసరావు-ఎస్.జి.టి.,	**మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల** బి.శెట్టిపేట, భట్నవిల్లి ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

స్పందన వినతులను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన వినతులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికాశుక్లా, డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, జెడ్పి సిఇఒ ఎ.రమణారెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఇడి డిఎస్.సునీత, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, పౌరసరఫరాల డిఎం డి.పుష్పమణిలతో కలిసి హాజరయ్యారు. జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, పరిష్కరించాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లంకా పద్మావతి జయంతిని పురస్కరించుకుని ఆమె మనవరాలు అరుణ మాధవి వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన బాల్యమంతా అమ్మమ్మ వద్దనే గడిచిందన్నారు. ఆమె తమను ఎంతో అల్లారు ముద్దుగా, క్రమశిక్షణతో పెంచిందన్నారు. గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవన విధానంలో తల్లిదండ్రులను కూడా పట్టించుకోని స్థితిలో అమ్మమ్మను స్మరించుకుంటూ వృద్ధులకు బియ్యం, పప్పు దినుసులు అందించిన అరుణ మాధవి సేవా తత్పరత అభినందినీయమన్నారు. అనంతరం పద్మావతి కుమారుడు వెంకట శ్రీనివాసరావు సౌజన్యంతో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనగేష్, రత్న ప్రసాద్, రాఘవరావు, రాజా పాల్గొన్నారు.

మండల కేంద్రంగా మామిడాడపై వినతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గొల్లల మామిడాడను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు కలెక్టర్ కృతికా శుక్లాకు సోమవారం వినతిపత్రం అందించారు. మామిడాడ మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే తొమ్మిది గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆమెకు వివరించారు. అనంతరం కలెక్టరేట్ స్పందన కార్యక్రమం బయట విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కన్వీనర్ కె.భామిరెడ్డి మాట్లాడుతూ 1985లో మామిడాడను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తారని ప్రతిపాదన వచ్చినా నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా మామిడాడ మండల కేంద్రంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జుత్తుక శ్రీను, ఆర్ నాగు, శివరామిరెడ్డి, నాగమళ్ల వీరభద్రరావు, కొల్లు పెద్దకాపు, మాజీ ఎంపిపి సబ్బెళ్ల గంగిరెడ్డి, కుడుపూడి శ్రీనివాస్, సుందరపల్లి వీరభద్రరావు, గుత్తుల సత్యనారాయణ, చింతా దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీ సభ్యునిగా బూరాడ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల సివిల్ సప్లయిస్ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా జర్నలిస్టు బూరాడ శ్రీనివాసరావును నియమిస్తూ తహశీల్దారు వజ్రపు జితేంద్ర సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తహశీల్దారు చైర్మన్‌గా, ఎంపిపి పెంకే సత్యవతి కో చైర్మన్‌గా ఉన్న కమిటీలో సభ్యునిగా నియమించారు.

తహశీల్దారు కార్యాలయాల వద్ద సిపిఎం ధర్నాలు

కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం చేపట్టిన సమరభేరిలో భాగంగా సోమవారం తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్లకు వినతిపత్రాలు అందించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, నగర నాయకులు కె.సత్తిరాజు, ప్రసాద్, చంద్రమళ్ల పద్మ, రామలక్ష్మి, సత్తిబాబు మాట్లాడారు. అనంతరం 1000 సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అర్బన్ తహశీల్దార్ వరహాలయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నాయకులు మలకా వెంకటరమణ, వేణు, సూరిబాబు, ఏసూరి శ్రీనివాస్, సిహెచ్.విజయ్ కుమార్, శేషు, రమేష్, కుమారి, రమణమ్మ, సూర్యారావు, రవి, దుర్గా ప్రసాద్, శ్రీకాంత్, రాణి పాల్గొన్నారు. **కోటనందూరులో** సిఐటియు కార్యదర్శి ఎస్‌కె.పద్మ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు కార్యదర్శి అప్పారావు, బాబ్జి, అప్పలనర్స, గౌరితల్లి, లక్ష్మి, సత్యవతి వరలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** సిపిఎం నాయకులు జి.అప్పారెడ్డి తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కె.నాగేశ్వరరావు, సిహెచ్.పద్మాకర్ రావు, వి.గంగాధర్, ఎం.లోవరాజు, పి.విజయకుమార్ పాల్గొన్నారు. **ఏలేశ్వరంలో** సిపిఎం నాయకుడు చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, మాసా రామారావు శీలి బాలరాజు, ఎం.రాంబాబు, కొల్లి చిన్నారి, పోలమాటి పద్మలత, ఆరుగుళ్ల బాలాత్రిపుర సుందరి, కాకాడ నాగరత్నం, జల్లు అప్పలరాజు, వేమగిరి దొంగబాబు, రౌతు సత్యనారాయణ ఉన్నారు. **తాళ్లరేవులో** ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ నాయకులు కెఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారానికి వచ్చింది మొదలు ఇప్పటివరకు నిత్యవసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయన్నారు. ఈ ధర్నాకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, దళిత నాయకులు వాకపల్లి చిరంజీవి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో వల్లు రాజబాబు, దుప్పి అదృష్టదీపుడు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, మందనక్క తణుకురాజు, పలివెల సింహాచలం, పాలెపు ఈశ్వరరావు, చొల్లంగి వెంకటలక్ష్మి, నేల అన్నవరం, మురమళ్ల శ్రీను పాల్గొన్నారు. **పెద్దాపురంలో** ధర్నా అనంతరం తహశీల్దారు జితేంద్రకు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు, మాగాపు నాగు, దారపురెడ్డి కృష్ణ, ఆర్.వీర్రాజు, యాసలపు రమేష్, కె.అప్పన్న, సుబ్బలక్ష్మి, హనుమంతు, సిరపరపు మరిడియ్య, గూనూరు వెంకటరమణ, తైనాల శ్రీను, వడ్డి సత్యనారాయణ, డి.సత్యనారాయణ, దారపురెడ్డి క్రాంతికుమార్ పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్‌లో** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాద్‌రావు మాట్లాడారు. నాయకులు కరణం గోవిందరాజు, పి.వీరబాబు, డి.శ్రీను, చల్లా మహేష్, బి.శ్రీను, కత్తెరి వెంకటేష్ పాల్గొన్నారు. **పిఠాపురంలో** సిపిఎం నాయకులు కుంచే చిన్న, కోనేటి రాజు మాట్లాడారు. కె.నాగేశ్వరరావు, కె.మణి, జి.వీరబాబు, గోపాలకృష్ణ, కె.నాగలక్ష్మి, పి.చంటి, జి.అప్పారావు, గోవిందాచారి, సూర్యనారాయణ, పొట్లూరి రామకృష్ణ, వి.నాగు పాల్గొన్నారు.

తాళ్లరేవులో..

పెద్దాపురంలో..

పిఠాపురంలో..

సామర్లకోటలో..

ఉత్సాహంగా టెక్ ఛాంప్-2023

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలోని టెక్‌ఛాంప్-2023 పేరిట నిర్వహించిన టెక్నికల్ ఈవెంట్ విజ్ఞానదాయకంగా ఎంతో ఫలవంతంగా జరిగినట్టు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అల్ట్రాటెక్ సిమెంట్ అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ సహకారంతో సివిల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ (విజయవాడ) ప్రాంతీయ అధిపతి కె.వెంకటరామన్, అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ కాకినాడ సెంటర్ నుంచి బాదం సుందరరావు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాధాన్యత గురించి తెలిపారు. డీన్ అకడమిక్ డాక్టర్ ఎస్.రమాశ్రీ ముఖ్య అతిథులకు జ్ఞాపికను అందజేశారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా డాక్టర్ బి.రామ్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.మణికంఠతో కలిసి ఈవెంట్ కో ఆర్డినేషన్‌లో కీలక పాత్ర పోషించారు. వారిని పలువురు అభినందించారు.

ప్రతి సమస్యకూ నాణ్యమైన పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ మేనేజర్ కర్రి సత్యనారాయణ హామీ ఇచ్చారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను నిర్వహించారు. కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశాల మేరకు మేనేజర్ కర్రి సత్యనారాయణ ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా 21 మంది, స్పందన ద్వారా ఐదుగురు వివిధ సమస్యలపై మేనేజర్‌కు సమస్యలు విన్నవించారు. మంచినీరు, పారిశుధ్య, డెబ్రిస్ తొలగింపు, వీధి దీపాల నిర్వహణ వంటి ఆయా సమస్యలను మేనేజర్ దృష్టికి తీసుకురాగా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపి హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, ఉద్యాన సహాయ సంచాలకులు టివి.సిరిల్, డిఇలు మాధవి, సుబ్బారావు, టిపిఆర్ఒ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న మేనేజర్

ఉత్కంఠగా ఉప సర్పంచుల ఎన్నిక

ప్రజాశక్తి - తాళ్లరేవు, రౌతులపూడి, పెదపూడి

తాళ్ళరేవు పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక సోమవారం ఉత్కంఠగా సాగింది. 14 మంది వార్డు సభ్యులున్న తాళ్ళరేవు పంచాయతీలో వైసిపి, టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఇద్దరు పోటీలో నిలిచారు. వైసిపి బలపరిచిన అభ్యర్థి విత్తనాల పార్వతి విజయం సాధించారు. వైసిపి, టిడిపి బలపరిచిన అభ్యర్థికి ఏడేసి ఓట్లు సమానంగా రావడంతో సర్పంచ్ ఓటు కీలకంగా మారింది. సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి తన ఓటును విత్తనాల పార్వతికి వేయడంతో విజయం వరించింది. విత్తనాల పార్వతి, ఆమె భర్త విత్తనాల రామకృష్ణను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి మండల కన్వీనర్ కాదా గోవింద కుమార్, మాజీ సర్పంచ్ రెడ్డి బాబు, గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకన్న , బొంతు మోహన్, చిట్టూరి చలపతి, నందికోళ్ల శ్రీమన్నారాయణ, దేవస్థానం కమిటీ చైర్మన్ కొల్లు శ్రీనివాస్, పొన్నాడ భైరవమూర్తి, కుడుపూడి మల్లేష్, బొంతు శ్రీను, పిల్లి పరందేశ్వరరావు, మణికంఠ పాల్గొన్నారు.

రౌతులపూడి : ఎ.మల్లవరం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఇటీవల మృతి చెందడంతో సోమవారం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు ఇటీవల నిర్వహించిన వార్డు సభ్యుల ఎన్నికల్లో ఐదో వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన రొంగల రాజేశ్వరిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఆమెను సర్పంచ్, వార్డ్ సభ్యులు అభినందించారు.



తాళ్లరేవులో ఉప సర్పంచ్ పార్వతితో సభ్యులు

పెదపూడి కాండ్రేగుల పంచాయతీ ఉప సర్పంచిగా సాంబత్తుల సూర్యనాగమ్మ ఎన్నికైనట్లు ఇఒపిఆర్‌డి, ఎన్నిక అధికారి ఎస్.శ్రీనివాసు తెలిపారు. సోమవారం పంచాయతీలో నిర్వహించిన ఉప సర్పంచ్ ఎన్నికలో 10 వార్డు సభ్యురాలు సూర్యనాగమ్మ ఎన్నికైందన్నారు. ఆమె కుమారుడు, వైసిపి ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు సాంబత్తుల చంటి మాట్లాడుతూ ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలపారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా పలువురి ఎంపిక

ప్రతి ఏడాదీ గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో పలు మండలాలకు చెందిన వారిని ఎంపిక చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా మండల పరిధిలోని రాయభూపాలపట్నం ఎంపిపి మెయిన్ స్కూల్ ఉపాధ్యాయుడు ఎండి ఎం.షరీఫ్‌ను ఎంపిక చేసినట్టు ఎంఇఒలు చౌదరి, ప్రభాకర శర్మ తెలిపారు. **జగ్గంపేట** మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా గురున సత్యనారాయణను ఎంపిక చేసినట్టు ఎంఇఒ స్వామి తెలిపారు. **కిర్లంపూడి** మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా గోనేడ మండల పరిషత్ స్కూల్ ఉపాధ్యాయుడు చికోటి అప్పలరాజును ఎంపిక చేసినట్టు కిర్లంపూడి ఎంఇఒ టి.జోసఫ్ తెలిపారు. **కరప** యండమూరు ఎంపిపి స్కూల్ సెకండరీ గ్రేడ్ టీచర్ అబ్దుల్ అలీమ్ ఎంపికైనట్టు ఎంఇఒ కెబి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ తెలిపారు. **గండేపల్లి** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గండేపల్లి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా చెక్క లక్ష్మి ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికారి కెహెచ్.నాయక్ తెలిపారు. మండలంలోని మురారి ప్రాథమిక పాఠశాలలో ఆమె సేవలు అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఎంపిపి చలగళ్ల దొరబాబు, జెడ్‌పిటిసి పరిమి మంగతాయారు బాబు, మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆమెకు అభినందనలు తెలిపారు. **సామర్లకోట రూరల్** మాధవపట్నం మండల పరిషత్ పాఠశాల హెచ్ఎం మంజు త్రిమూర్తులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్టు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య తెలిపారు. ఎంఇఒ పి.పుల్లయ్య, సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఉపాధ్యాయ సంఘాలు, మండల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

త్రిమూర్తులు

షరీఫ్

లక్ష్మి

అప్పలరాజు

సత్యనారాయణ

అబ్దుల్ అలీమ్

సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్

బిఒఐ ఖాతాదారులకు మరిన్ని సేవలు

ప్రజాశక్తి - యానాం

ఖాతాదారులకు మరిన్న సేవలందిస్తున్నట్టు బ్యాంకు ఆఫ్ ఇండియా (బిఒఐ) విశాఖపట్నం జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం యానాం పడవలరేవు వీధిలోని బిఒఐ బ్రాంచిను విష్ణాలయం వీధిలోని వేరొక భవనంలోకి మార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్యాంకు సేఫ్ రూమ్‌ను డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్.జేజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జోనల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2007లో యానాంలో బిఒఐ బ్రాంచిని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ 16 ఏళ్లలో ఈ బ్రాంచి ద్వారా రూ.108 కోట్ల మేర బిజినెస్ చేసినట్టు తెలిపారు. ఖాతాదారులకు అదనంగా కొన్ని బెనిఫిట్స్ కలిగేలా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. యానాం బ్రాంచి మేనేజర్ బి.మహేష్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్.జేజేశ్వరరావు, బ్రాంచి మేనేజర్ మహేష్, పి.అశోక్ కుమార్, హరితేజ పాల్గొన్నారు.

'డ్రీమ్స్'లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి -యానాం

యానాం డ్రీమ్స్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. పలువురు చిన్నారులు రాధా కృష్ణ వేషధారణలతో అలరించారు. ఈ వేడుకల్లో డ్రీమ్స్ మేనేజర్ గంగాధరవర్మ, హెచ్ఎం మాథ్యూస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా సాగర్

ప్రజాశక్తి- తాళ్లరేవు

జిల్లా స్థాయి సివిల్ సప్లైస్ విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా తాళ్ళరేవు జడ్పిటిసి సభ్యుడష్ట్ర దొమ్మేటి సామ్యూల్ సాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా నుంచి తనకు ఉత్తర్వులు అందినట్లు సోమవారం సాగర్ విలేకరులకు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల, జిల్లా స్థాయి అధికారులు సభ్యులుగా ఉండే ఈ కమిటీలో తనకు చోటు దక్కడం ఆనందదాయకమని సాగర్ అన్నారు. తన నియామకంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పరిశుభ్రత పై విద్యార్థులు ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కాచి చల్లార్చిన సురక్షిత నీరే తాగాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదని, ప్రతి ఇంటి మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. స్వచ్ఛ భారత్ పఖ్వాడాలో భాగంగా సోమవారం తాళ్లరేవు హైస్కూల్ చిన్నారులు తాళ్ళరేవు మెయిన్ రోడ్డు, పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఆశాలత, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, భానుమతి విద్యార్థులు పాల్గొన్నారు.


సాయం అందిస్తున్న ఏలూరు బాలు

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి మంత్రి రాజా సాయం

ప్రజాశక్తి-కోటనందూరు

రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తుని పట్టణంలో 17 వార్డ్‌కు చెందిన వ్యక్తి కొంతకాలంగా కిడ్నీల వ్యాధితో బాధి పడుతున్నాడు. ఆయన కుటుంబ పోషణ భారంగా మారి, ఆరోగ్యానికి వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు మంత్రి రాజా దృష్టికి తీసుకెళ్లారు. ఆయన రూ.2 లక్షల ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు అందించారు. అనంతరం హాస్పిటల్‌లో చేర్పించారు. మంత్రి రాజా సాయానికి తోడు కో ఆప్షన్ సభ్యుడు ఏలూరు బాలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మరో రూ.2 లక్షలు అందించారు. వార్డ్ కౌన్సిలర్ అల్లాడ దివాణం, ఏలూరు బాలు బాధితునికి సాయం అందజేశారు.

కొండయ్యపేటలో గడపగడపకూ..

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 6వ సచివాలయం పరిధిలోని 9, 11 వార్డులకు సంబంధించి కొండయ్యపేట తదితర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు.అ న్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, సచివాలయం అడ్మిన్ బి.ప్రకాష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు పెంటకోట సత్తిబాబు, బలుసు కనకం, గోకేడ అప్పారావు, విడదాసరి రాజా,వాసంశెట్టి గంగ, వైసిపి నాయకులు జాలా దావీదు, చింతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

పసి పిల్లలపై లైంగిక వేధింపులను నివారించే దిశగా పడాల ఛారిటబుల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో పడాల ఛారిటబుల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆర్‌జేడీ జి.నాగమణితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఉన్న పిల్లలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, సేఫ్టీ రూల్స్, పోక్సో చట్టం, ఇంటర్నెట్ సేఫ్టీ వంటి విషయాలపై పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ మాడ్యూల్ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. కాకినాడ రోటరీ క్లబ్ సహకారంతో జిల్లాలో 75 వేల మంది చిన్నారులకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథ్, పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రాజెక్టు మేనేజర్ పద్మావతి, పడాల చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సూర్య ప్రసాద్, రోటరీ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్కరాజు సత్యనారాయన్, సెక్రటరీ బాబీ, సభ్యులు కళ్యాణ చక్రవర్తి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

స్థానిక సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర్ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని టిడిపి కౌన్సిలర్లు మున్సిపల్ ఎఇకి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్, టిడిపి బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ పూర్తయ్యి ఆరు నెలలు గడుస్తున్నా లారీ యూనియన్ ఆఫీస్ ఎదురు రోడ్డు, నాలుగో వార్డ్ వినాయకుడు గుడి పక్కన సిసి రోడ్డు, పంట కాలువపై ఆర్‌సిసి కల్వర్టు, మూడో వార్డు సాయిబాబా గుడి రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. లింగవరం కాలనీలోని ముఖ్య రహదారి పైప్ లైన్ నిర్మాణ నిమిత్తం ధ్వంసం చేసి తిరిగి నిర్మాణాల చేపట్టలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా వెంటనే నిర్మాణాలు చేపట్టకపోతే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, కోణాల వెంకటరమణ, ఎండగుండి నాగబాబు, కార్యకర్తలు జొన్నాడ వీరబాబు, బెల్లని శ్రీను, తుంపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కోటనందూరు

బేడ, బుడగ జంగాల కులస్తులకు ఎస్‌సి ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిపిఎం తుని మండల కార్యదర్శి నకిల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తహశీల్దారును కలిసి వారి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తుని పట్టణం ఒకటో వార్డులో 20 ఏళ్లుగా వారు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. వారికి ఇళ్ల పట్టాలివ్వాలని, పక్కా ఇళ్లు కట్టించాలని, కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యకాల రమేష్, రమణ, యోహాను పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయ సంఘం కోశాధికారిగా సివివి

ప్రజాశక్తి-పెదపూడి

ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎంఇఒ2 సివివి.సత్యనారాయణ ఎంపికయ్యారు. పెదపూడిలో ఆయన సోమవారం మాట్లాడుతూ ఏలూరు రెవెన్యూ భవన్లో ఈ. నెల 3న రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల కార్యవర్గ సమావేశం నిర్వహించారన్నారు. కాకినాడ జిల్లా నుంచి రాష్ట్ర కోశాధికారిగా తాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఆయనను ఎంపిడిఒ విజయభాస్కర్, ఎంఇఒ-1 వెంకటేశ్వరరావు, సిఆర్‌పిలు అభినందనలు తెలిపారు.

విద్యారంగ సమస్యలపై సంగ్రామ యాత్ర

ప్రజాశక్తి-అమలాపురం

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్రను సోమవారం ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అమలాపురం జెడ్‌పి బాలుర హైస్కూల్ నుంచి ఐవి జండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అమలాపురంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టల్స్ మెస్ ఛార్జీలు, పెండింగ్‌లో ఉన్న కాస్మెటిక్ ఛార్జీలు రిలీజ్ చేయాలని, రెగ్యులర్‌గా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అధ్వాన స్థితిలో ఉన్న వసతి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని వారిపై వేదింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సైకిల్ యాత్రలో జిల్లా కన్వీనర్ మదన్, కో కన్వీనర్లు ప్రణీత్ సాయి, శంకర్, సభ్యులు సందీప్, యువ, సంజన, ప్రవీణ్, తేజ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఐవి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి ఐవి

శాస్త్రీయ అవగాహనను పెంచాలి

ప్రజాశక్తి-కాకినాడ

శాస్త్రీయ అవగాహన, మూఢనమ్మకాలు పారదోలడమే కాకుండా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు సూచించారు. జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా 17వ మహాసభ సోమవారం ఐడియల్ కాలేజీలో జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎం.ఆర్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజంలో ఒక ప్రముఖ పాత్ర వహిస్తోందన్నారు. రాజ్యాంగంలో నిర్దేశించిన అంశాలపై అవగాహన కల్పించాలని, ప్రతి కార్యకర్తా దీనిపై స్పందించాలని సూచించారు. ప్రముఖ రేడియో అంకాలజిస్ట్, మెడికోవర్ హాస్పిటల్ డాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ గుండె జబ్బుల తర్వాత వేగంగా విస్తరిస్తున్న వ్యాధి కాన్సర్ అని చెప్పారు. ఈ వ్యాధికి సంబంధించిన లక్షణాలపై అవగాహన కలిగించారు. సత్య స్కాన్స్ డైరెక్టర్ డాక్టర్ కాదా వెంకటరమణ తెలుసుకుందామా మన ప్రపంచాన్ని అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ పాటర్న్ డాక్టర్ సిహెచ్.రవికుమార్ జన విజ్ఞాన వేదిక ఆశయాలను లక్ష్యాలను వివరించారు. అనంతరం కె.త్రిమూర్తులు రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నికున్నారు. గౌరవ అధ్యక్షునిగా పి.చిరంజీవినీకుమారి, డాక్టర్ కాదా వెంకటరమణ, వి.సత్యనారాయణ రెడ్డి, మేకా సుబ్బారావు, అనంతరావు, జిల్లా అధ్యక్షునిగా కెఎంఆర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీరామారావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, ఇఆర్.సుబ్రహ్మణ్యం, ఖాజామొహిద్దీన్, ఆలపాటి శ్రీనివాస్, బివివి సత్యనారాయణ, మల్లికార్జునరావు, పి.బాలాజీ, సమతా కన్వీనర్ మంగతాయారు, ఎన్‌వి.పద్మావతి, ఎన్.సూర్యనారాయణ, వై.నానిబాబు, ఈశ్వరరావు, యుఎస్ఎన్.రెడ్డి, ఎం.శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణ పనుల వేగవంతం

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివద్ధి ఫలాలను ప్రజలకు చేరువ చేసే దిశగా చేపట్టిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్య ఆరోగ్యం, డ్వామా, డీఎల్డీవోలతో కలిసి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పూర్తయిన భవనాలను వెంటనే హ్యాండ్ ఓవర్ చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ఇసుక, సిమెంటు, ఐరన్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచామని, జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి ఇంజనీరులతో సమన్వయం చేసుకుని నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో ప్రగతి చూపాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్, ఇన్‌ఛార్జి డ్వామా పీడీ ఎం.భానుప్రకాష్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు పాల్గొన్నారు.

పాత్రికేయుని కుటుంబానికి సాయం

ఏలేశ్వరం : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ విలేకరి ఎస్‌వివి.సత్యనారాయణ కుటుంబాన్ని ప్రత్తిపాడు ఎంఎల్‌ఏ పర్వత పూర్ణచంద్రప్రసాద్ సోమవారం పరామర్శించారు. వ్యక్తిగతంగా రూ.లక్ష సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన విలేకరిని కోల్పోయామనిన్నారు. సత్యనారాయణ కుటుంబానికి అవసరమైన ఏ సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. సత్యనారాయణ భార్య పద్మజ, కుమార్తెలు సాయిశ్రీ, జ్ఞానశ్రీ, తల్లి అప్పలరాజులను పరామర్శించారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, పాలగుమ్మి — ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, కొత్త చెరువు, H/o. భట్నవిల్లి — సిహెచ్.రమేష్- హెచ్.ఎం., ఎ.దుర్గాదేవి - ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, పాలగుమ్మి — డి.ఏడుకొండలు - ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, నక్కావారిపేట, బండారులంక — వై.సునీత-ప్రధానోపాధ్యాయురాలు, కె.వి.మురళీకృష్ణ-ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, దంగేటివారిపాలెం, బండారులంక — పి.వి.ఎస్.చంద్రరావు-ప్రెసిడెంట్ యుటిఎఫ్, ఆర్.నాగరాజారావు-ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, కాపటి వీధి, బండారులంక — కె.నాగేశ్వరరావు - ప్రధానోపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, వల్లూరివారి పేట, బండారులంక — బి.సత్యానందరావు-ప్రధానోపాధ్యాయులు, జె.గౌతమ్-ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, సాకుర్రు గరువు — కాలెపు కిషోర్‌కుమార్-హెచ్.ఎం., ఆకుల బాల బసవేశ్వరరావు-ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, బి.కె.ఎన్. సాకుర్రు — జి.ఎం.వి.సత్యనారాయణ-ప్రధానోపాధ్యాయులు, కె.పూర్ణమంజుల-ఎస్.జి.టి.,
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, ఇందుపల్లి — ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ UTF
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప తత్వవేత్త డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తోటి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శభాకాంక్షలు తెలుపుతూ...,
కడియం మండలం యు.టి.ఎఫ్. శాఖ
తూర్పు గోదావరి జిల్లా
కె.భీమయ్య — గౌరవ అధ్యక్షులు
బి.ఆనంద్ విజయ్ కుమార్ — అధ్యక్షులు
ఆకుల వీర్రాజు — ప్రధాన కార్యదర్శి
అల్లాడ బాలాజీ — సహాధ్యక్షులు
ఎం.వనజ — సహాధ్యక్షురాలు
వి.హనుమంతరావు — కోశాధికారి
మరియు కడియం మండల శాఖ ఆఫీస్ బేరర్స్

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరగని దీక్షతో, ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో, రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
SAIRAM VIDYANIKETHAN KNOWLEDGE IS POWER GUTTENADEEVI I.POLAVARAM MANDAL
సాయిరామ్ విద్యానికేతన్
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
POWERED BY LEAD
ఇంగ్లీష్ మీడియం, L.K.G. to 10th
గుత్తెనదీవి, ఐ.పోలవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ 9533331920, 9908855742
నాటి ధనరాజు, B.Sc., B.Ed., లీడ్ స్కూల్ అకడమిక్ కో-ఆర్డినేటర్
సలాది శ్రీనివాసరావు, M.Sc., B.Ed., కరస్పాండెంట్
మాగాపు సీతారత్నం, B.A., B.Ed., ప్రిన్సిపాల్, సెల్:8328508928

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
గురువులు సురతరులు - గురువులు కల్పవృక్షం వంటి వారు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
కుడుపూడి మహాలక్ష్మి
2023 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

అవార్డు గ్రహీత చేతుల మీదుగా స్టూడెంట్ స్థాయి నుండి ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడం జరిగింది

ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేతుల మీదుగా అవార్డు తీసుకొనుచున్న కుడుపూడి మహాలక్ష్మి, భార్య కె.వి.వి.లక్ష్మి
అభినందనలు తెలుపుతూ...
MEO-1: బి.వేణుగోపాల్
MEO-2: జి.పైడిరాజు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల
కోనపాపపేట, యు.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా

ఘనంగా యువమంతన్

ప్రజాశక్తి - కాకినాడ

దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 9,10 తేదీల్లో జరుగబోయే జి20 సదస్సు సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు యువమంతన్- 20 విదేశాంగ మంత్రుల సమావేశం(మోడల్ జి 20) నిర్వహించామని హెచ్ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక ఎంఎస్ఎన్ ఛార్టీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అలపాటి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. జి20 సదస్సు, లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి దశ నుంచి పర్యావరణ-పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రిత్వ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, టర్కీ, జపాన్, ఇండోనేషియా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, కెనడా, చైనా, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, ఇటలీ, మెక్సికో, దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా ఇరవై దేశాల తరుపున ఇరువై మంది విద్యార్థులు ఆయా దేశాల తరుపున మాట్లాడారు. అలాగే 19వ సదస్సుకు అతిథ్య మిచ్చే బ్రెజిల్ దేశ ప్రతినిధికి ఇండియా రిపోర్ట్‌ను అందజేయడంలో ఆద్యంతం జి 20 సదస్సును తలపించేలా విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన చేశారని ఆయన తెలిపారు. శక్తి వనరులను పొదుపుగా వినియోగించడంపై జి20 దేశాల్లో అమలవుతున్న కార్యక్రమాలపై చర్చ జరిపినట్లు నిర్వహకులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సి.హెచ్ శ్రీహరిరావునాయుడు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్ మాట్లడుతు విద్యార్థుల్లో పర్యవరణం పట్ల చైతన్యం కలిగించేందుకు దీన్ని నిర్వహించామన్నారు. ఈ కా ర్య క్ర మం లో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, గోవిందు, కాంతభిలాష, లక్ష్మి, శ్రీరామ మూర్తి, పద్మవతి, దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువమంతన్‌లో పాల్గొన్న విద్యార్థులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని యర్నగూడెం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని చిన్నాయిగూడేనికి చెందిన సునీల్‌కుమార్, శ్రీను, బబ్లూ బైకుపై యర్నగూడేనికి బయలుదేరారు. వారు జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద ఆగివున్న లారీని వేగంగా వచ్చి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సునీల్‌ఖుమార్(28), శ్రీను(23) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన బబ్లూ(22)ను ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే మృతి చెందాడు. దేవరపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోటనందూరులో కుండపోత

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు మండలంలో కోటనందూరు, అల్లిపూడి గ్రామాల్లో సోమవారం సాయంత్రం మూడు గంటల నుంచి ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షం వల్ల పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరింది. ఈ వర్షంతో వరినాట్ల వేసే వీలుంటుందని రైతులు భావిస్తున్నారు. వర్షం వల్ల రోడ్లన్నీ జలమయంగా మారాయి. .

గూడాల మృతి దళిత వర్గాలకు తీరని లోటు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గుడాల కృష్ణ మృతి దళిత వర్గాలకు తీరని లోటు అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో ఎస్‌సి, ఎస్‌టి యునైటెడ్ ఫారం ఆధ్వర్యంలో కృష్ణ సంతా పభను నిర్వహించారు. నూకరాజు అధ్యక్షత జరిగిన ఈ సభలో ఎస్‌సి, ఎస్‌టి మోనటరింగ్ కమిటీ మాజీ సభ్యులు అయితాబత్తుల రామేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన గూడాల ప్రజల మనసుల్లో నాటుకు పోయారన్నారు. గుడాల కృష్ణ ఎస్‌సి కార్పొరేషన్ ఈడీగా, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులుగా పనులు చేశారన్నారు. దళితుల కోసం ఎన్నో సేవలు చేశారన్నారు. తొలుత గూడాల చిత్రపటానికి దళిత నాయకులు, ఆయన కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఫణేశ్వరరావు, ఎస్.కొండబాబు, బచ్చుల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గూడాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

నాణ్యతతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్పందనకు వస్తున్న అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజభరత్, డీఆర్ఓ నరసింహులు తో కలసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ స్పందనలో 100 అర్జీలను వివిధ సమస్యలు పరిష్కారం నిమిత్తం ప్రజల నుంచి స్వీకరించామన్నారు. వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ, ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్‌లో 82, ఆఫ్ లైన్ లో 18 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలతో ఉండాలన్నారు. వివిధ శాఖలలో అర్జీలపై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ :- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం - 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం. - ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 424.58 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలోనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

AMALAPURAM AREA CELL NO-8074656196

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు :: అమలాపురం

I.A.No. 1274/2022

O.S.No. 34/2022

బిట్వీన్:

బద్ద కళావతి ...పిటీషనరు /వాది

అండ్

యాళ్ళ కృష్ణ and another ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

పేపరు ప్రకటన

R-1 / 1st Respondent:

యాళ్ళ కృష్ణ, తండ్రి: రత్తాలు, హిందువు, Glass Work, age 40 yrs, D.No. 4-5-25, Near Ethu Road, Venkata Krishnapuram, Konkapalli, Amalapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District.

R-2/ 2nd Respondent:

యాళ్ళ రామసుందరి, భర్త: కృష్ణ, హిందువు, House Wife, age 35 yrs, D.No. 4-5-25, Near Ethu Road, Venkata Krishnapuram, Konkapalli, Amalapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 34/2022లో ఐ.ఎ.నె. 1274/2022లో 1వ మరియు 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 1వ మరియు 2వ రెస్పాండెంటు అయిన మీకు తెలియపరచుచున్నాము. వాయిదా **ది.11-09-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపరచుకోవలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా : 11-09-2023, సమయం : 10:30 ని॥లకు

శ్రీ కె.మల్లపురాజు

శ్రీ కె.ఎస్.శ్రీరామ్

అడ్వకేట్స్, అమలాపురం.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు **మామిడి మారుతీశ్వరరావు, తండ్రి: రామచంద్రరావు,** డో.నెం. 3-46, వాటర్ ట్యాంక్ వీధి, అనతంపల్లి, ప॥గో॥జిల్లా, ఎ.పి. నా క్లయింటుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయబడినది.

నా క్లయింటు మామిడి మారుతీశ్వరరావు గారు ఈ క్రింది షెడ్యూలు దఖలు దస్తావేజుగా మామిడి రామచంద్రరావు, తండ్రి: మామిడి అప్పారావు, కొత్తపల్లి వెంకట నాగ సుబ్బలక్ష్మి, భర్త: కొత్త సత్యనారాయణ గార్ల ద్వారా ది.19-07-2023వ తేదీన అనంతపల్లి సబ్ రిజిష్టారు వారి వద్ద దఖలు పొందిన రిజిష్టరు డాక్యుమెంటు నెం. 4053/2023. ఈ డాక్యుమెంటు నెం. సంబంధించిన లింకు డాక్యుమెంటు తేది. 18-02-1992న రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు నెం. 145/1992, తేదీ 03-08-2023వ తేదీన అనంతపల్లి నుండి నల్లజర్ల నా భార్య మామిడి వీరవెంకట నాగ శ్రీ శిరీషాతో బండిపై వెళుచుండగా మార్గ మధ్యంలో పడిపోయినది. ఆ డాక్యుమెంటు ఎవరికైనా దొరికననూ లేక ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ క్రింఇ అడ్రసుకు తెలియజేయగలరు.

షెడ్యూలు హద్దులు

తూ॥గో॥జిల్లా, నల్లజర్ల మండలం, అనంతపల్లి సబుడి, అనంతపల్లి గ్రామం తాలూకు రి.స.నెం. 447.2రులు, డో.నెం.3-27 గల డాబా ఇల్లు ఇందలి స్థలం చ॥గ॥312 లకు హద్దులు: ***తూర్పు:*** అ॥46లు పంచాయితీ రోడ్డు. ***దక్షిణం:*** అ॥61లు చట్టా ఉమామహేశ్వరి గారి స్థలం, ఇల్లు. ***పడమర:*** అ॥46లు వుద్దగిరి ప్రభాకరరావు గారి స్థలం, ఇల్లు. ***ఉత్తరం:*** వుద్దగిరి బాలకృష్ణ వగైరాల స్థలం, ఇల్లు.

పమ్మి వి.నాగవీరభద్రుడు

అడ్వకేట్, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా.

సెల్: 77023 11197

PUBLIC NOTICE

This Public Notice is given on the instructuin of My Client **Mamidi Marutheswara Rao, S/o. Rama Chandra Rao** of Ananthapalli Village, Nallajerla Mandal, East Godavari District, A.P.

That my client has acqurred the below mentioned schedule property under Regd. Gift Settlement Deed No. 4053/2023 excuted by Mamidi Ramachandra Rao, S/o. Satyanarayana. To that document the Link Document No. 145/1992, Dated on 18-02-1992 was lost during My Client travelling from Ananthapalli to Nallajerla by Two Wheeler on 03-08-2023 therefore this public notice is issued to all that anybody has of the Sale Original Lost Documents /claim /right /objections over the schedule property. They shall came forward with documentary proof within fifteen days (15) from the date of this notice to the under signed else. If Shall between deemed that there are no claims (or) objection over the schefule property and the transcation will be proceeded with.

DOCUMENT SCHEDULE

East Godavari District, Nallajarla Mandal, Ananthapalli Village in R.S.No. 447/2, D.No. 3-27, House of 312 Sq. Yards following Boundaries. ***East:*** Panchayat Road 46 Ft. ***South:*** House site of Chatla Uma Maheswari 61 Ft. ***West:*** House Site of Uddagiri Prabhakara Rao 46 Ft. ***North:*** House Site of Uddagiri Bala Krishna and Others 61 Ft. Within the boundaries site with all easementary right.

PAMMI V.NAGA VEERA BHADRUDU

Advocate, Tadepalligudem, W.G.Dt.

Cell: 77023 11197

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు :: అమలాపురం

O.S.No. 34/2022

బిట్వీన్:

బద్ద కళావతి ...వాది

అండ్

యాళ్ళ కృష్ణ and another ...ప్రతివాదులు

పేపరు ప్రకటన

D-1 / 1st Defendant:

యాళ్ళ కృష్ణ, తండ్రి: రత్తాలు, హిందువు, Glass Work, age 40 yrs, D.No. 4-5-25, Near Ethu Road, Venkata Krishnapuram, Konkapalli, Amalapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District.

D-2/ 2nd Defendant:

యాళ్ళ రామసుందరి, భర్త: కృష్ణ, హిందువు, House Wife, age 35 yrs, D.No. 4-5-25, Near Ethu Road, Venkata Krishnapuram, Konkapalli, Amalapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 34/2022లో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు తెలియ పరచుచున్నాము. వాయిదా **ది.11-09-2023 వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియ పరచుకోవలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా : 11-09-2023, సమయం : 10:30 ని॥లకు

శ్రీ కె.మల్లపురాజు

శ్రీ కె.ఎస్.శ్రీరామ్

అడ్వకేట్స్, అమలాపురం.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET

Dispute. No. 52/2019

Between:

KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch

Represented by its, Legal Officer.

.... Disputant

A N D

Jonnalagadda Haron Rao & Other

.... Opponents

To

1. Jonnalagadda Haron Rao S/o. Irmiya, Hindu, Aged about 29 year, Occ: SPF Constable R/o. Q.No. B/301 Pylon Colony , Nagarjuna Sagar Village Peddavoora Mandal Nalgonda District
2. Gudipudi Vijay Raju S/o. Divid Raju, Hindu, Aged about 30 years, Occ: Constable R/o. H.No. 7-3021 Velpalam Town & Mandal Prakasham District
3. Thadamalla Meena Kumari, W/o.Balakrishna Hindu, Aged about 52 years, Occ:Sweeper in N.S Dam R/o. Q.No..C/38, Pylon Colony , Nagarjuna Sagar Village Peddavoora Mandal Nalgonda District
4. Kalimela Jagannadha Reddy ,S/o Appa Rao Hindu, Aged about 32 years, Occ: SPF Constable R/o.HNo 4-46Veduru Nagaram Addateegala Mandal East Godavari District

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,

ADVOCATE,

Guntur Dist.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పలువురి ఎంపిక

వాసంశెట్టి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా నంగవరం ఎంపిపి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వాసంశెట్టి వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో వెంకటేశ్వరరావుకు ఈ పురస్కారం అందించనున్నారు. 25 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయునిగా సేవలందించిన వెంకటేశ్వరరావుకు జిల్లా పురస్కారం లభించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **రామచంద్రపురం** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు కె.గంగవరం మండలానికి చెందిన మల్లెడ దుర్గాదేవి ఎంపికయ్యారు. బాలాంతరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆమె పనిచేస్తున్నారు. 2 003 నుంచి ఆమె ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలోను, కాజులూరు మండలంలోని అంద్రంగి, కుయ్యేరు గ్రామాల్లో పనిచేసే బదిలీపై కె.గంగవరం మండలంలోని బాలాంతరంలో పనిచేస్తున్నారు. దుర్గాదేవి ఎంపిక పట్ల మండల విద్యాశాఖ అధికారి అలజింగి నాగరాజు, చోడిశెట్టి రామాంజనేయులు, ఎంపిపి పంపన నాగమణి, వైసిపి నాయకులు పెట్ట శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ సొసైటీ అధ్యక్షులు చిక్కం విజయ బాబు, ఉపాధ్యాయిని అభినందించారు.

మల్లెడ దుర్గాదేవి

కాఫీ పౌడర్‌తో రాధాకృష్ణన్ చిత్రం

అమలాపురం రూరల్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సెప్టెంబర్ 5న అందరూ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నా చిత్రాంజలి అంటూ సోమవారం అమలాపురం మండలం పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల్లో చిత్రలేఖన ఉపాధ్యాయునిగా పని చేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ కాఫీ పౌడర్ ఉపయోగించి రాధాకృష్ణన్ చిత్రాన్ని పెయింటింగ్ వేశారు.ఈ పెయింటింగ్ అందరినీ ఆకట్టుకుంది.

గురుపూజోత్సవాలకు యుటిఎఫ్ దూరం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గురుపూజోత్సవాన్ని వేడుకల్లో దూరంగా ఉండాలని సోమవారం ఐ పోలవరం యు టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మట్టపర్తి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గంటా సూర్యచ ంద్రరావు పిలునిచ్చారు వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న అసంబద్ధ వైఖరి, అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించకుండా తాత్సారం చేయటం వల్ల, మనస్తాపానికి గురిచేయటం వల్ల ఉపాధ్యాయ దినోత్స వేడుకల్లో దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘం సభ్యులందరు సహకరించాలని కోరుచున్నాము.

ఆదిత్య ప్రొఫెసర్ సువర్ణ లక్ష్మికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ కె.సువర్ణలక్ష్మి జెఎన్‌టియు అనంతపురం నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. కాన్ఫ్లిక్ట్స్ అండ్ రి సొల్యూషన్స్ ఇన్ ది సెలెక్ట్ నావెల్స్ అఫ్ సౌల్ బెల్లో అనే అంశంపై ఆమె సమర్పించిన థీసిస్‌కు ఈ డాక్టరేట్ పొందారని తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రమేష్, డీన్ పిఎస్‌వివిఎస్.రవికుమార్, హ్యూమానిటీస్ అండ్ బేసిస్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ సి.రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు ఆమెను అభినందించారు.

ప్రమాదంలో గాయపడిన పాస్టర్ జాన్

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట-కాకినాడ రోడ్డులోని అచ్చంపేట ఎడిబి రోడ్డు వంతెన సమీపంలో బైక్ ను లారీ ఢీకొట్టిన ప్రమాదంలో సామర్లకోట కు చెందిన శాంతి బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వంకా జాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం మోటార్ సైకిల్‌పై పాస్టర్ జాన్ కాకినాడ వెళుతుండగా ఒక లారీ బైక్ ను ఢీ కొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. అతి వేగంగా వెళుతూ లారీ మోటారు సైకిల్ ను ఢీకొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికుల సహకారంతో అచ్చంపేట రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో వ్యక్తికి యావజ్జీవం

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్, తాళ్లరేవు

ఇంటి ముందు గిన్నెలు కడగవద్దని ఎన్నిసార్లు చెప్పిన వినడంలేదని కోపంతో తమ్ముడి భార్యను కర్రతో తల పగలు కొట్టి హత్య చేసిన కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.5000 జరిమానా, జరిమానా కట్టలేని పరిస్థితిలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్షను విధిస్తూ 3వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి పి.కమలా దేవి తీర్పు వెలువరించారు. సోమవారం కోర్టులో జరిగిన విచారణలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.ఆదిత్యకుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదన వినిపించారు. స్పీడ్ ట్రయల్ కేసులను పర్యవేక్షిస్తున్న ఫలితంగా అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ పి.శ్రీనివాస్, కాకినాడ ఎస్‌డిపిఒ మురళీకష్ణ రెడ్డి సలహాలతో ప్రస్తుత కాకినాడ రూరల్ సిఐ కె.శ్రీనివాసు, కోరింగ ఎస్ ఐ పి.శ్రీనివాస్ కుమార్ వారి కోర్టు కానిస్టేబుల్ మహాలక్ష్మీ ప్రసాద్, ఈ కేసు విచారణ మొదలు, తుది తీర్పు వెలువరించే వరకు ప్రాసిక్యూషన్ వైపు వాదనలు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా వినిపించేలా కషి చేశారు. పై కేసులో నిందితునికి శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ తరపున వాదనను వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.ఆదిత్య కుమార్‌ను, అప్పటి దర్యాప్తు అధికారులు డిఎస్‌పి యస్.రాంబాబు, సిఐ పి.ఈశ్వరు డిని, ఎప్పటికప్పుడు సమయానికి సాక్ష్యులను ప్రవేశపెట్టి, మోనిటరింగ్ చేసిన కాకినాడ రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసు, కోర్టు కానిస్టేబుల్ ప్రసాద్‌ను జిల్లా ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి -రామచంద్రం పురం

దొంగతనం కేసులో నేరం రుజువుకావడంతో ఇద్దరు నిందితులకు 8 నెలల జైలు శిక్ష విధిస్తూ సోమవారం కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాలు ఇవి.. వి.తాళ్లపొలం గ్రామ శివారున గల కంచిపేటకి చెందిన బొద్దుశ్రీను షాప్‌లో మార్చి14 మార్చి2023న చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు పై ద్రాక్షారామ ఎస్ఐ వినోద్ కేసు నమోదు చేసి బొద్దు జయబాబు, నమల చంటి బాబులను అరెస్ట్ చేశారు. ఈ కేసు లో సోమవారం వాదోప వాదాలు తరువాత రామచంద్రపురం ఎజెఎఫ్‌సిఎం జడ్జి నాగేశ్వర రావు నాయక్ తీర్పు చెప్పారు. ఇద్దరు నిందితులపై నేరం రుజువు కావడం తో వారిద్దరికీ 8 నెలలు శిక్ష విధించారు. బాధితుల తర పున వాదనలు బి.రామ తులసి వినిపించారని వినోద్ తెలియజేశారు.

చిట్యాలలో బంగారం, నగదు అపహరణ

ప్రజాశక్తి-గోపాలపురం

ఇంట్లో ఎవరూ లేని సమయంలో బంగారం, నగదు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన సేనాపతి అయ్యప్ప స్వామి తన కుటుంబ సభ్యులు పనుల నిమిత్తం బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా 7 కాసుల బంగారం వస్తువులు, రూ.23 వేలు నగదు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గోపాలపురం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ, మరియు సిబ్బందితో సంఘటన స్థానిక వెళ్లి పరిశీలించారు. క్లూస్ టీమ్ ను రప్పించి సమగ్ర దర్యాప్తుచేసి పూర్తి వివరాలు సేకరిస్తామని, నిందితుల్ని గుర్తించి పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో రహదారిలో బెదిరించి పలు దొంగతనాలు చేసిన వ్యక్తులు అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు. వివరాలు ఇవి.. గత నెల 24.08.2023న గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలోని పుట్టా వీరభద్రరావు తాళ్లూరు వైపు నుంచి ఎల్లమెల్లి వెళ్తుండగా ఒక గుర్తుతెలియని వ్యక్తి మోటార్ సైకిల్ పై వచ్చి తాను పోలీసునని చెప్పాడు. తన మాట వినకపోతే ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించి అతని వద్ద నుంచి రూ.10వేల నగదు, ఒక వెండి ఉంగరం, అదే రోజున మురారి గ్రామంలో రామయ్యపాలెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వంశీని బెదిరించి అతని వద్ద నుండి రూ.5వేల నగదు ఒక సెల్ ఫోన్ పట్టుకుని పోయాడు. ఈ ఘటనలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసులు నమోదు చేసి తన సిబ్బందితో దర్యాప్తు చేశారు. మోసాలకు పాల్పడిన వ్యక్తి నల్లా శివ ఎఫ్‌కె.పాలెం పిఠాపురం మండలం చెందిన వ్యక్తిని సోమవారం ఉదయం అరెస్టు చేశారు. అతను వద్దనుండి ఒక గ్లామర్ మోటార్ సైకిల్ ను, ఒక సెల్ ఫోన్, రూ.2వేల నగదును స్వాధీన పరుచు కున్నట్లు, అతనిని రిమాండ్ నిమిత్తం పెద్దాపురం కోర్టుకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

నేరాలు ఘోరాలు

నిత్యావసరాలు అందజేస్తున్న జెడ్‌పిటిసి సభ్యుడు శ్రీనివాసరావు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి-అయినవిల్లి

వెలువలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ ద్వారా మంటలు వ్యాపించి బూల గంగాజలం చెందిన తాటాకిల్లు కు నిప్పు అంటుకోవడంతో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను అదుపు చేశారు. అయితే తాటాకిల్లు పూర్తిగా కాలిపోవడంతో ఇందులో నివసిస్తున్న మూడు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబాలను స్థానిక జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు పరిశీలించి తక్షణమే స్పందించి గన్నవరపు సూర్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వంట సామగ్రి గిన్నెలు, రైస్ ప్యాకెట్స్, దుస్తులు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు ప్రభుత్వం నుంచి వచ్చే సాయం కూడా అందించేందుకు కషి చేస్తామని తెలిపారు స్థానిక సర్పంచ్ బొంతు మణి శ్రీను, ఎంపీటీసీ చల్లబత్తుల సాయి లక్ష్మీ శ్రీను, వార జయసావిత్రి, కాశి సత్యనారాయణ, మేడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ ఘటనలో ఇద్దరిపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గోదావరిలో వేటాడుతున్న సమయంలో జరిగిన ఘర్షణలో ఒకరినొకరు కొట్టుకుని గాయపరచుకున్న సంఘటనపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలం లోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన కొంద్రు మధుబాబు, కుంచె రాజేష్ ఇద్దరు గోదావరిలో చేపలు పట్టుకొని జీవనం సాగిస్తుంటారు ఈ నేపథ్యంలో ఈ నెల 3 వ తేదీ సాయంత్రం సమయంలో బ్యారేజీ వద్ద చేపలు పట్టుకునే విషయంలో ఒకరినొకరు గొడవపడి కొట్టుకుని గాయపరచుకున్నారు. ఇద్దరు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు హాస్పిటల్ నుంచి వచ్చిన సమాచారమేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కుమార్ తెలిపారు.

హత్యాయత్నం కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం జెడ్‌పిటిసి సభ్యురాలి ఎలిశెట్టి అమత భర్త ఎలిశెట్టి నరేష్ పై జరిగిన హత్యాయత్నం కేసులో మరో నిందితుడిని తిమ్మాపురం పోలీసులు సోమవారం అరెస్టు చేసి కోర్టుకు అప్పగించారు.వివరాలు ఇవి.. గత ఏడాది ఆగస్టు 16న సామర్లకోట మండలం పి.వేమవరం గ్రామంలో జెడ్‌పిటిసి సభ్యురాలి భర్త నరేష్ పై కొందరు వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానికి సంబంధించి అప్పట్లో ముగ్గురు వ్యక్తులను తిమ్మాపురం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు అప్పగించారు. అయితే ఈ ఘటనకు సంబంధించి మరో వ్యక్తి పాత్ర కూడా ఉందనే అనుమానంపై పోలీసులు దర్యాప్తు జరిపారు. నాగబాబు అనే వ్యక్తికి ఈ హత్యాయత్నం కేసులో ప్రమేయం ఉందని నిర్ధారణతో అతనిని అరెస్టు చేసి కోర్టుకు అప్పగించారు. కోర్టు నాగబాబుకు రిమాండ్ విధించినట్టు పోలీసులు తెలిపారు.

పేకాడుతున్న 13 మంది అరెస్ట్

ప్రజాశక్తి-సీతానగరం

సీతానగరం లంకూరు శివారులో సోమవారం పేకాట ఆడుతున్న 13మందిని పోలీసులు అరెస్టు చేశారు. సీతానగరం ఎస్ఐ చిరంజీవికి అందిన సమాచారం మేరకు లంకూరులో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 13 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశారు. సంఘటనా ప్రాంతంలో దొరికిన రూ.5,230 నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మంగళవారం కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం సమరభేరి

అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకంగా ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు రాష్ట్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా సోమవారం అమలాపురంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. దేశవ్యాపితంగా ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అధిక ధరలను అదుపు చేయాలని, సరసమైన ధరలకు నిత్యావసరాలు అందించాలని, కరెంట్ చార్జీలు తగ్గించాలని సిపిఎందేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందనీ ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం నాయకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మోడీ 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కారు కానీ ఆచరణలో సంవత్సరానికి కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ నాయకులు పాము బాలయ్య, జి.దైవవాణి తదితరులు నాయకత్వం వహించారు.

అమలాపురం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకుల నిరసన ప్రదర్శన

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

మండపేట స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమభేరి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.కష్ణవేణి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నదన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీచేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకి అనుమతి ఇచ్చేదిలేదని బెదిరిస్తుడడంతో ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ అత్యుత్సాహంతో అమలు చేస్తున్నారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యపరిష్కరించాలని, అధికధరలను అదుపు చేయాలని సరసమైన ధరలకు నిత్యావసరాలు అందించాలని, కరెంట్ చార్జీలు తగ్గించాలని సిపిఎం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందన్నారు. సమభేరీ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాల న్నారు. అనంతరం స్పందనలో తహాశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావుకు మెమోరాండమ్ అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంగారుకొండ, రాణి, కొమరపు నరేంద్రకుమార్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

ముమ్మిడివరం సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసరించుకోవాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ సిపిఎం దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా ముమ్మిడివరం తహాశీల్దార్ కార్యాలయం వద్ద వద్దధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గుదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. జగన్ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తానని, విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని గాలికి వదిలేసి 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి సఖిలే సూర్య నారాయణ, పాము బాలయ్య, దొమ్మేటి రాఘవులు, లక్ష్మణ్, కెవిపిఎస్ నాయకులు ఎన్. వెంకటేష్,,మహ్మద్ హుసేన్, సత్యనారాయణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కేంద్రం విఫలం

కాట్రేనికోన కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ విమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ ఝాన్సీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ తో పాటు రాంబాబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధానాలను అమలు చేయకపోతే అప్పుకు అనుమతిచ్చేది లేదని రాష్ట్ర ప్రభుత్వాలను బెదిరిస్తుందన్నారు. ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ అత్యుత్సాహంతో అమలు చేస్తుందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భ అధికారంలోకి రాగానే ఈధరలు తగ్గిస్తానని, విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని గాలికి వదిలేసి 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటలక్ష్మి, జి.దుర్గ, బి.పార్వతి, శ్రీనివాస, పి. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

'మండపేట' సమరభేరిలో పాల్గొన్న సిఐటియు నాయకులు

ముమ్మిడివరంలో సిపిఎం నాయకుల ధర్నా

కాట్రేనికోనలో సిఐటియు నాయకుల ధర్నా

రాజోలులో నూతన వధూవరుల ఊరేగింపు

ఆకట్టుకున్న ఊరేగింపు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ కుమారుడు సుఖేష్, శ్రీరంగ నాయకిల వివాహం సందర్భగా ఏర్పాటు చేసిన ఊరేగింపు అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. అత్యంత ఖరీదైన రోల్స్ రాయిస్‌లో, కేరళ వాయిద్యాలతో, మిరుమిట్లు గొలిపే బాణసంచాతో, యువతుల బులెట్ బండ్ల డ్రైవింగ్ విన్యాసాలతో వధూ, వరులను రాజోలు పుర వీధుల్లో ఊరేగించారు. మండపేట నుంచి వచ్చిన సాంప్రదాయ దుస్తులు ధరించి చేసిన బుల్లెట్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అంగర లో డిసిసిబి బ్రాంచ్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ వీర్రాజు

డిసిసిబి నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర లో డిసిసిబి బ్రాంచ్ నూతన భవనాన్ని సోమవారం ఉమ్మడి తూర్పు గొదావరి జిల్లా డిసిసి బి ఛైర్మన్ ఆకుల వీర్రాజు ప్రారంభించారు. అంగర గాంధీ సెంటర్ లో అన్ని వసతులతో నిర్మించిన భవనంలోకి డిసిసిబి బ్రాంచ్ ను మార్చారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి సాపిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.47కోట్ల టర్నోవర్ తో ఉన్న ఈ బ్రాంచ్ ద్వారా రైతులకు, కౌలు రైతులకు వ్యవసాయ , బంగారం , గహ రుణాల వంటి పలు రకాల సేవలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ ఆర్‌వి.నరసింహ రావు, బ్యాంక్ డైరెక్టర్ రాజిబాబు, నాబార్డ్ ఎజిఎమ్ డిడి.స్వామి నాయుడు, జి ఎం.ప్రవీణ్, బ్రాంచ్ మేనేజర్‌లు డి.పట్టాభిరాము, టి.రవికుమార్, సూపర్‌వైజర్ వినయ్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూనిఫారమ్ అందజేసిన దుర్గారావుతో విద్యార్థినులు తదితరులు

విద్యార్థినులకు యూనిఫామ్ అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినులకు సోమవారం గొల్లవిల్లి లక్ష్మీ నారాయణ ట్రేడర్స్ అధినేత మానే దుర్గారావు 26 యూనిఫారమ్ జతలను అందజేశారు. విద్యార్థినిలు పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా దుర్గారావు విద్యార్థినులకు సూచించారు. యూనిఫారమ్ అందజేసిన దుర్గారావును పాఠశాల హెచ్‌ఎం ఎల్.రాణి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై వికలాంగుని ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక గడియార స్థంభం వద్ద ఉన్న రమా ఐస్‌పార్లర్‌లో పనిచేస్తున్న బల్లా సత్యనారాయణ తనను దూషించడమే కాకుండా, దాడికి ప్రయత్నించాడని స్థానిక అబ్బిరెడ్డి రామదాసు కాలనీకి చెందిన వికలాంగుడు సుబ్రహ్మణ్యం సోమవారం స్పందనలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ముందుగా వికలాంగులు ఈ దాడి ఘటనకు నిరసనగా అమలాపురం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో జిల్లా వికలాంగుల ఐక్య జెఎసి ఛైర్మన్ పెనుమాల నాగరాజు, నిమ్మకాయల సురేష్ కొప్పాడి నాగరాజు, జొన్నాడ రాజు, పశ్చిమాల శ్రీను, బొంతు శ్రీను నాగవరపు పరశు రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో పేద విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ పాలక ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఒకప్పటి డివిజన్ కేంద్రం ప్రస్తుత జిల్లా కేంద్రంగా ఉన్న అమలాపురంలో గత 50 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని, అభివద్ధికి మూలమైన విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. డివిజన్ కేంద్రంగా ఉన్నప్పటి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజలు విద్యార్థి సంఘాల డిమాండ్ ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వాలు కూడా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు అమలాపురం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల ఈ విద్యా సంవత్సరం నుంచి ఏర్పాటు చేయాలన్నారు. అదే క్రమంలో రూ.కోట్ల ప్రభుత్వ నిధులతో అభివద్ధి చేసిన ఎస్‌కెబిఆర్ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించి, కళాశాల ఏర్పాటు చేసిన దాతల ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ప్రజా ఉద్యమాన్ని ఉదతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లాకు అందించారు. ఈ మేరకు కలెక్టర్ స్పందిస్తూ అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు అమలాపురం డివిజన్ అధ్యక్షులు ఎస్.రమేష్ డేవిడ్, అంబేద్కర్ గల్లా రాజేంద్ర, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

అర్జీలను పరిష్కారమే లక్ష్యంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో అర్జీదా రుల నుండి సుమారుగా 185 అర్జీలను జిల్లా కలెక్టర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలందించే ఉద్దేశంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వేదిక స్పందనకు మెరుగ్గా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కూడా రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఈ రెండు కార్యక్రమాల నిర్వహణ పట్ల జిల్లాస్థాయి అధికారులు మరింత ప్రత్యేక ఫోకస్ పెట్టి పనిచేయాలని సూచించారు. జగనన్నకు చెబుదాం' కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి వినతి పరిష్కారమయ్యే వరకూ ట్రాకింగ్ చేస్తారని సంక్షేమ పథకాల లబ్ధి, ప్రభుత్వ సేవలను పొందడంలో ఎలాంటి సమస్యలున్నా ఏమైనా అవాం తరాలు ఎదురైనా ఫిర్యాదులు చేయడం జరుగుతోందని వాటి పరిష్కారంపై కూడా సకాలంలో దష్టి సారించాలని సూచించారు. ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్ ద్వారా పౌరులు ఎప్పటికప్పుడు తమ ఫిర్యాదుల స్థితి, పరిష్కారం గురించి తెలుసుకునే వీలుందన్నారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లతో పాటు నేరుగా సిఎం కార్యాలయం పర్యవేక్షిస్తుందన్నారు గడువు దాటిన అర్జీలు లేకుండా జిల్లా స్థాయి అధికారులు నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరిస్తూ రీఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదా రుల సంతప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కార సరళి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో ఈనెల 8, 9, 10 తేదీలలో రాజమహేంద్రవరం మంజీరా మాల్ లో నిర్వహించనున్న సి ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మల్టీపర్పస్ సౌకర్యాల గోదాములు నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబం ధించి స్థలాలు కొరత ఉందన్నారు. వివిధ శాఖల వద్ద ఖాళీగా ఉన్న స్థలాల వివరాలను కలెక్టర్ కార్యాల యానికి సమర్పించి ఆయాభివద్ధి కార్యక్రమాల కొరకు సహకరించా లని ఆమె జిల్లా స్థాయి అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు, డిఇఒ ఎం.కమల కుమారి, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, నోడల్ అధికారి భీమేశ్వరరావు, డిఎస్ఒ ఎ.పాపారావు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్

మాట్లాడుతున్న రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు

ఆర్‌డిఒ కార్యాలయంలో 'స్పందన'

రామచంద్రపురం రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారికార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చాయి. ఒకటి1- పాస్ పుస్తకం మంజూరు చేయవలసినదిగా, 2-ఆక్రమణ తొలగించాలని, నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని, 1-సర్వే లో భూమి తక్కువగా చూపించుట సరిచేయాలని, రామచంద్రపురం మున్సిపాలిటీ ప్లాన్ అప్రూవల్ చేయుటలో ప్రభుత్వం వారికి నష్టం వచ్చే విధముగా చేయుటపై విచారణ చేయవలసినదిగాను అర్జీలు వచ్చినట్లు వివరించారు కార్యక్రమంలో ఆర్‌డిఒ సింధు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాగుర్జునకు అభినందనలు తెలుపుతున్న సర్పంచ్ తదితరులు

మెరకపాలెం ఉపసర్పంచ్‌గా నాగార్జున

ప్రజాశక్తి-రాజోలు

మెరకపాలెం ఉప సర్పంచ్ గా ఎలుమర్తి నాగార్జున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన గిడుగు సూర్యనారాయణ అనారోగ్యంతో మరణించారు. అప్పటి ఉపసర్పంచ్‌గా పనిచేస్తున్న ఆయన కుమారుడు గిడుగు బుజ్జి బాబు సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించారు. దీంతో మెరక పాలెం ఉప సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడింది.ఈ నేపథ్యంలో ఉప సర్పంచ్ పదవికి పోటీ నిర్వహించగా టిడిపి, జనసేన బలపరిచిన అభ్యర్థి ఎలుమర్తి నాగార్జున సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ఉప సర్పంచ్‌గా ఎన్నికైన నాగార్జునను గ్రామ సర్పంచ్ గిడుగు బుజ్జి బాబు, అడబాల సత్య రమేష్, గిడుగు శేఖర్, అడబాల రామకృష్ణ, గ్రామ కార్యదర్శి ఎరుబండి శ్రీనివాస్ అభినందించారు. ఎన్నికల అధికారిగా మలికిపురం మండల పంచాయతీ విస్తరణ అధికారిగా మంగాదేవి వ్యవహరించారు.

సురేష్‌కు ధృవపత్రం అందజేస్తున్న అధికారులు

నార్కేడిమిల్లి ఉపసర్పంచ్‌గా సురేష్

ఆత్రేయపురం మండ లంలోని నార్కేడిమిల్లి గ్రామ పంచాయతీకి ఉపసర్పంచ్‌గా సురేష్ ఎన్నికయ్యారు. ఇప్పటవరకు ఉప సర్పంచ్‌గా ఉన్న పి.వెంకట్రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం ఎన్నికల అధి కారి వి.కృష్ణ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించగా ఎన్నికల్లో పోతురెడ్డి సురేష్ విజయం సాధించారు. దీంతో ఎన్నికల అధికారి ఉప సర్పంచ్‌గా సురేష్‌ని ప్రకటిస్తూ ధ్రువపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలనాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు వెంకటరమణ ఉన్నారు

పారిశుధ్య కార్మికుల జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-అమలాపురం

గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు జీతాలు చెల్లించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఐ. పోలవరం మండలం టి .కొత్తపల్లి గ్రామపంచాయతీలో గత 10 సంవత్సరాలు నుంచి పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న జగడం నాగేశ్వరవు,వడ్డీ సాక్షి, నాగభూషణం, సత్యనారాయణలు తమకు మూడు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదని వాపోయారు. కరోనా సమయంలో కూడా ప్రాణాలు లెక్క చేయకుండా గ్రామం అంతటినీ శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలకు కాపాడడం జరిగిందన్నారు. మా గ్రామ పంచాయతీలో గత 7నెలల నుంచి జీతాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందనీ ఈరోజుకి ఇవ్వలేదన్నారు. పంచాయతీ నుంచి 6 నెలల నుంచి రావాల్సి ఉండగా 3నెలల క్రితం మా గోడు డిపిఒ, కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మీరు కలుగ చేసుకుని మొత్తం జీతాలు ఇవ్వాలని గ్రామ సెక్రెటరీకి చెప్పినప్పటికీ 3 నెలలుజీతాలు మాత్రమే ఇచ్చారన్నార. ఇంకా 3 నెలలకు రావాల్సి ఉందనీ మా సమస్యలు మీ దృష్టికి తీసుకురావడంతో మమ్మల్ని విధుల నుంచి తొలగించారన్నారు. మాకు రావాల్సిన బకాయి జీతాలు చెల్లించి తిరిగి ఉద్యోగంలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శుక్లా కు వినతి పత్రం అందజేశారు.

వినతి పత్రం అందజేసేందుకు వచ్చిన పారిశుధ్య కార్మికులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు సోమవారం కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి కపిలేశ్వరపురం గ్రామాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు బాబు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత చంద్రబాబు పాలనలో 2014 -19వరకు అభివృద్ధి, సంక్షేమం కొరకు రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కాలంలో అన్ని విధాల అభివృద్ధి ఆగిపోయిందన్నారు . టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రంగాలను అభివద్ధి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధిని వివరిస్తూ రెండు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ హామీ పత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలువిత్తనాల వాణి శ్రీదేవి, షేక్ వలీ జాని, వైట్ల సూర్యప్రభ వల్లూరి ఇందిరా రాణి, సుంకర కృష్ణవేణి, నక్కిరెడ్డి కనకవల్లి, నామాల బొజ్జియ్య పువ్వుల చిట్టిబాబు, సాక శ్రీనివాస్ పార్వతినేని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ పోరాటం

జెఎసి నిరసన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి- తాపేశ్వరం రోడ్డు పూర్తయ్యేంత వరకు పోరాటం చేస్తామని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. సోమవారం తాపేశ్వరం గ్రామం నుంచి ఇప్పనపాడు వరకు జెఎసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వాహనాలు ఎదురెదురుగా వచ్చే సమయంలో ద్విచక్ర వాహనాలకు ఇబ్బంది లేకుండా బెర్ములు వేయాలని చెప్పినప్పటికీ అధికారుల స్పందించలేదన్నారు. జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం రోడ్డు పర్యవేక్షణ చేపడతామన్నారు. అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రోడ్డు నిర్మాణం, తదితర విషయాల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు.

నిరసన తెలుపుతున్నజెఎసి నాయకులు

రోడ్డు భవనాల శాఖ జెఇ సూర్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు పనులు ప్రారంభించామని నెల రోజుల్లో సుమారు 950 మీటర్లు రోడ్డు వేస్తామన్నారు. వేసవిలో కల్వర్టుల నిర్మాణం అనంతరం డ్రైన్ల పనులు పూర్తి చేస్తామన్నారు. రోడ్డు పనులకు ఇబ్బంది లేకుండా భారీ వాహనాలు రాకపోకలు నిలిపివేస్తామన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎన్.బలరాం, వివిధ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జెఇ నాగేశ్వరావు

బల్క్ మిల్క్ సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

జెడ్.మేడపాడు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.15.74 లక్షలతో నిర్మిస్తున్న బల్క్ మిల్క్ సెంటర్ పనులను మండల జెఇ నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ వ్యక్తిగత కారణాలతో వదిలివేయడంతో ఎంఎల్సి తోట త్రిమూర్తులు చొరవ తీసుకుని మరో కాంట్రాక్టర్ ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. వచ్చే నెలాఖరకు పనులు పూర్తి చేస్తామన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగిరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని వెలిచేరు గ్రామంలో గడప..గడపకూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతి ఇంటింటికి వెళ్లి వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అయిన నాటి నుండి నేటి వరకు అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని వాటిని అధికారుల దష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వివిధ సామాజిక వర్గాలకు మొత్తం రూ.17,65,63,932 లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు.

గడప..గడపకూ కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ

భారాలు మోపేందుకు పోటాపోటీ...

- ఛార్జీల పెంపుతో నలిగిపోతున్న సామాన్యులు
- సిపిఎం సమర భేరి ధర్నాలో అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజలపై ధరల భారాలు మోపడంలో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ పోటీపడుతున్నారని సిపిఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ ధ్వజమెత్తారు. సోమవారం రాజమహేంద్రవరం సబ్ -కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో సమర భేరి పేరుతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.అరుణ్ మాట్లాడుతూ కోట్లాది మంది కార్మికులకు వేతనాలు పెరగక, నూతన ఉద్యోగాలు రాక ధరలు, ఛార్జీల భారాలతో సామాన్యులు నలిగిపోతున్నరని, ప్రజలకు విద్యుత్ బిల్లు ముంటుకుంటేనే షాక్ కొట్టే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను ఎడాపెడా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారాలను వేస్తున్నాయని విమర్శంచారు కోట్లాది మంది కార్మిక వర్గానికి గత 10 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమని అన్నారు. కనీస వేతనం రు.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా చదుకువుకున్న యువతకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి వంట గ్యాస్ రు 350 ఉంటే 9 ఏళ్ళ కాలంలో రు.1,200 కు పెంచారని, ఎన్నికలు సమీపిస్తుండటంతో కంటి తుడుపుగా రూ.200 తగ్గించారాని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ ధరలు సగానికి తగ్గినా దేశంలో ప్రజలపై పెట్రోల్, డీజిల్‌పై అసలు ధరకంటే మూడు రెట్లు పన్నులు వేసి ప్రజలను పీల్చుకుని తింటున్నారని విమర్శించారు. ఇందన ధరలు పెరగడం వల్ల రవాణా ఛార్జీలు పెరిగి, సరుకులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు ప్రజలపై పన్నుల భారలు వేస్తూ మరో వైపు అంబానీ, ఆధానీలకు పన్నుల రాయితీ, అప్పులు రద్దు చేస్తూ ప్రజల సంపదను దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో మోడీ అనుంగ శిష్యుడిగా ప్రజలపై, 4 ఏళ్ళ కాలంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టారని ఎద్దేవా చేశారు. మోడీ ప్రతిపాదిస్తున్న విద్యుత్ సంస్కారణల చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రజలపై అదనంగా ట్రూ- ఆఫ్, సర్దుబాటు 1, సర్దుబాటు 2, ఫిక్సిడ్ ఛార్జీల పేరుతో రెట్టింపు బిల్లులు వేస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఉపశమహరించుకొనకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్ర ప్రజలపై జగన్ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసే చెత్త విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఎస్ఎస్.మూర్తి, టి.సావిత్రి, నాయకులు పడాల.రామకష్ణ, ఐ. సుబ్రహ్మాణ్యం, ఎస్.మాచారావు, సోమేశ్వరావు, వై. బేబీ రాణి, వెంకటలక్ష్మి, ఆనంద్, జరీనా షరీఫ్, రాజా, రాంబాబు, వి.రాము తదితరులు పాల్గొన్నారు. **చాగల్లులో** తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం శాకా కార్యదర్శి కెకె.దుర్గారావు పాల్గొని మాట్లాడారు. తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జి.సుబ్బారావు, కె.బుద్ధుడు, జె.శ్రీను పాల్గొన్నారు. **కొవ్వూరు** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. సిపిఎం నాయకులు పి.గంగాధరరావు మాట్లాడారు. నాయకులు ఎం.వీరబాబు, కె.కనకారావు, షేక్ మీరా సాహెబ్, బీరా రవి, తాతా రాంబాబు పాల్గొన్నారు. **తాళ్లపూడిలో** బస్టాండ్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ బైకుర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు ఎం.సుందర్‌బాబు పాల్గొని మాట్లాడారు. వి.నరసింహమూర్తి, సుంకర వెంకటేశ్వరరావు, ఉప్పే కేదార్, సత్తిబాబు, ఎస్.సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **నిడదవోలు** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. డానియేల్, ప్రసన్నకృష్ణ, బేబి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న అరుణ్

తాళ్లపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

చాగల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

కొవ్వూరులో వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

8 నుంచి సీఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల 8, 9, 10 తేదీల్లో రాజమహేంద్రవరం నగరంలో సీ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరా లను కలెక్టరేట్‌లో ఆమె ప్రకటించారు. "సీ ఫెస్టివల్" వేడుకలు రాష్ట్రంలో విజయవాడ, కర్నూల్, విశాఖపట్నం, రాజమహేం ద్రవరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీ ఫుడ్ వినియోగాన్ని పెంపుదలలో భాగంగా మత్స్య సంపద వలన కలిగే ప్రయోజనాన్ని, వాటి ద్వారా లభించే పోషక విలువలపై ప్రజల్లో గణనీయమైన అవగాహన కల్పించడం ఈ సీ ఫుడ్ ఫెస్టివల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నిత్యం తీసుకునే ఆహారంలో ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ఇతర నాన్ వెజిటేరియన్ ఆహార పదార్థాల కంటే సీ ఫుడ్ ఆరోగ్యకరమైన కొవ్వుతో నిండిన ఆహారం తీసుకోవడం సాధ్యం అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో మంచి ఆక్వా కల్చర్‌తో కూడిన ఉత్పత్తులు లభ్యం అవుతాయని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆర్ట్స్ కళాశాల నుంచి మునిసిపల్ కార్యాలయం గోకవరం బస్టాండ్ వరకు 2 కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, భూమి ఆర్గానిక్ సంస్థ అధినేత రఘురామ్, ఇతర జిల్లా అధికారులతో కలిసి ఉదయం 7 30కి ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఉదయం 11 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఫిష్ ఆంధ్రా డొమెస్టిక్ మార్కెటింగ్ లబ్ధిదారులతో, సరఫరాదారులతో సమావేశం జరుగుతుందని వివరించారు. రెండో రోజు ఆక్వా రైతులు, ప్రొఫెసర్లు, ఎగుమతిదార్లతో సదస్సు, విద్యార్థులకు వివిధ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. మూడో రోజు ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వకత్వ, వ్యాస రచన, డిబెట్‌లలో పోటీలని నిర్వహించిన అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్. తేజ్ భరత్, డి ఆర్వో జీ. నరసింహులు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎస్‌కె దిల్షక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టూరిజం ఈడి వి. వెంకటచలం, భూమి ఆర్గానిక్ సంస్థ అధినేత రఘురామ్, తదితరులు పాల్గొన్నారు.

సీ ఫుడ్ ఫెస్టివల్ వివరాలను వెల్లడిస్తున్న కలెక్టర్ మాధవీలత

పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ చూపుతా...

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

గ్రామంలో డ్రైనేజీల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని నూతనంగా ఎంపికైన ఉప సర్పంచ్ తప్పిట్ల నాగ రవికుమార్ తెలిపారు. సోమవారం చివటం ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడారు. ఈ సం దర్భంగా సర్పంచ్ ఈడుపు గంటి సత్యనారాయణ మాట్లాడుతూ తమ మేనిఫెస్టో ప్రకారం ఐదు సంవత్సరాల పదవీకాలంలో మొదటి రెండున్నర సంవత్సరాలు ఉప సర్పంచ్‌గా కాపు వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించిన సమయం ముగిసిందని, మిగిలిన రెండున్నర సంవత్సరాల కాలానికి మాల వర్గానికి చెందిన వ్యక్తిని నియమించటం జరిగిందన్నారు. మాజీ ఉపసర్పంచ్ కూనపరెడ్డి పాండురంగ రాజీనామా అనంతరం, వార్డు సభ్యుడు గద్దె శ్రీధర్ నూతన ఉప సర్పంచ్‌గా తప్పిట్ల నాగ రవికుమార్‌ను బలపరచగా సభ్యుల ఆమోదంతో ఎన్నికల అధికారి కే. శ్రీనివాస్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఎంపిటీసీ వేముల సత్యనారాయణ, గన్నమని వరలక్ష్మి, దుర్గ, కార్యదర్శి కె.కృష్ణవేణి, చివటం సమత యూత్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రవికుమార్

200 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో రామకృష్ణ మిషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. 200మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కంటిలో శుక్లాల ఆపరేషన్ నిమిత్తం 8 మందిని పరమహంస యోగానంద ఆసుపత్రికి తరలించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు, డాక్టర్ వై రామచంద్రరావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, ఆశ్రమ ప్రతినిధి జి సుశీల, వెంకటరమణ నరసింహారావు, గద్దె బ్రహ్మన్న, కే శ్రీనివాస్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

మంచి సమాజం ఏర్పాటులో గురువులే కీలకం

ప్రజాశక్తి - కడియం

బాలలకు, యువతకు మంచి విద్యాబుద్ధులు బోధిస్తూ, ఉన్నత విలువలు గల సమాజాన్ని నిర్మించడంలో గురువులదే అగ్రస్థానం అని వైసిపి నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులకు మెరిటోరియస్ అవార్డుల బహుకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈఒ ఎస్ అబ్రహం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫిలాంతోఫిక్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజాయోన ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాస రావు అధ్యక్షతన అవార్డుల ప్రధానోత్సవంలో కడియం గ్రామానికి చెందిన గణిత ఉపాధ్యాయుడు ఉంగరాల వీరభద్రరావు, ప్రైవేటు పాఠశాల విద్యావేత్త ఆకుల సూర్యనారాయణ, దుళ్ళ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అన్యం దొరబాబులకు అవార్డులను జక్కంపూడి విజయలక్ష్మి, షర్మిలరెడ్డి, అబ్రహం చేతుల మీదుగా అందజేసి సన్మానించారు.క్రమంలో డా. గూటం స్వామి, చోడే కష్ణమూర్తి, వలి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న జక్కంపూడి

ఉప సర్పంచిగా మేక రాజు ఏకగ్రీవం

ఉప సర్పంచ్‌ను అభినందిస్తున్న హోంమంత్రి వనిత

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా మేక రాజు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. చాగల్లు గ్రామపంచాయతీలో సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారి ఆర్ శ్రవణ్ కుమార్ ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. గ్రామపంచాయితీ వార్డు సభ్యులందరూ మేక రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు ఉపసర్పంచిగా ముళ్ళపూడి ఉదయ భాస్కరరావు కొనసాగారు. చాగల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని మీనా నగరం గ్రామానికి చెందిన కట్టా సావిత్రి 1981 సంవత్సరంలో ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తిరిగి 42 ఏళ్ళ తర్వాత ఇదే గ్రామం నుంచి మేకా రాజు ఉప సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో ఆ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా ఎంపికైన మేక రాజును హోంమంత్రి తానేటి వనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి, ఎంపిడిఒ బి రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎల్ రవికుమార్, మాజీ సర్పంచ్ సురేంద్ర కుమార్, వార్డు మాజీ సభ్యులు గంద్రోతు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి పింఛన్ సొమ్మును అందిస్తున్న సర్పంచ్

ప్రక్కిలంకలో పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లతోపాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని ప్రక్కిలంక సర్పంచ్ యాళ్ళ స్వప్న అన్నారు. గ్రామంలో కొత్తగా మంజూరు అయిన 16 మంది లబ్ధిదారులకు సచివాలయం వద్ద సోమవారం పింఛన్లను సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు యాళ్ళ బాబురావు, పైడిమెట్ట కన్వీనర్ కొల్లి దుర్గారావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సమస్యపై కలెక్టర్‌ను కలిసి వివరిస్తున్న ఎంపిపి

గ్రామంలోనే ఇళ్ల స్థలాల కేటాయించాలి

ప్రజాశక్తి-గోకవరం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో గోకవరం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పంచాయతీ పరిధిలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాల ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు కోరారు. కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవిలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీవల్లి మాట్లాడుతూ జగనన్న కాలనీలకు సంబంధించి గోకవరం గ్రామంలో 1400 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో 600 మందికి తంటికొండ వెళ్లే దారిలో భూమిని కొనుగోలు చేసి స్థలాలు కేటాయించారని, మిగిలిన 800 మందికి రాజమహేంద్రవరం వెళ్లే దారిలో స్థలాలను చదును చేయగా కోర్టు వివాదాలతో పంపిణీ నిలిచిపోయిందన్నారు. దీంతో వీరికి తంటికొండకు వెళ్లే దారిలోనే స్థలాలు కేటాయించేందుకు 2022లో అప్పటి జెసి శ్రీధర్ ఏరియల్ సర్వే చేయించారన్నారు. ఇటీవల కృష్ణునిపాలెం పంచాయితీ పరిధిలో భూమిని కొనుగోలు చేసి ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. తంటికొండకు వెళ్లే దారిలో ఉన్న పొలాలు ఎకరం కేవలం రూ.25 లక్షలకే ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, అయితే కృష్ణునిపాలెంలో రూ.45 లక్షలకు కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి: ఎంపి భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

చెత్త సేకరణ ట్రాక్టర్‌ను డ్రైవింగ్ చేస్తున్న ఎంపి భరత్

రాజమహేంద్రవరం నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపి మార్గాని భరత్ రామ్ అన్నారు. నగర పాలక సంస్థ కొనుగోలు చేసిన పది ట్రాక్టర్లకు నగర కమిషనర్ కె.దినేష్ కుమార్‌తో కలిసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి భరత్ మాట్లాడుతూ ఏటా ట్రాక్టర్లను అద్దెకు తీసుకుని పారిశుధ్యం పనులకు ఉపయోగించడం జరుగుతోందని, దానివల్ల ఏటా సుమారు కోటి రూపాయలు అద్దెల రూపంలో చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ ఖర్చును తగ్గించేందుకు నగర పాలక సంస్థ చొరవ చూపి, పది ట్రాక్టర్లను సొంతంగా కొనుగోలు చేయడం వల్ల ఏటా రూ.50-70 లక్షలు సేవ్ అవుతాయన్నారు. నగర చుట్టు పక్కల చెత్తా చెదారాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు ఎంతగానో ఈ ట్రాక్టర్లు ఉపయోగపడతాయని తెలిపారు. గోదా వరి క్లీనింగ్ కు రూ.55 లక్షలు కాదని, రూ.55 కోట్లు మంజూరు అయ్యాయని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆ నిధులు విడుదల చేయలేదన్నారు. నగరంలో కంబాల చెరువును మూసేస్తున్నారనే ప్రచారం పనిగట్టు కుని చేస్తున్నారని..దాంట్లో వాస్తవం లేదన్నారు. నగ రంలో చిన్నపాటి వర్షం వస్తే ఆర్యాపురం, రైల్వే స్టేషను ఏరియా, కంబాల చెరువు తదితర ప్రాంతాలలో నీరు నిల్వ ఉంటున్న మాట వాస్తవమే అని, ఈ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత మూడు దఫాలుగా టిడిపి నేతలే మేయర్లు అయ్యారని, అప్పుడెందుకు ఈ ముంపు సమస్యపై దష్టి సారించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వైకాపా కోఆర్డి నేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఎస్ఈ పాండు రంగారావు, పాల్గొన్నారు.

విజయకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు


ఉత్తమ ఉపాధ్యాయిని విజయ

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ముత్యాలవారిపాలెం మండల పరిషత్ పాఠశాలకు చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యురాలు ఆచంట విజయ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యా యురాలుగా ఎంపికయ్యారు. గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఉన్నారు. రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ పొందిన ఈమె జిల్లాలో పలువురు ఉపాధ్యాయులకు మీనా రేడియో కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇచ్చారు. గతంలో మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక య్యారు. పెరవలి లైన్స్ క్లబ్ వారి ద్వారా ఉత్తమ ఉపాధ్యా యులుగా సన్మానం పొందారు. విద్యార్థుల మనసును హత్తుకునేవిధంగా బోధన చేయడంలో మంచి ప్రావీణ్యం గల ఉపాధ్యాయురాలుగా ఆచంట విజయ గుర్తింపు పొందారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దిన ఈమెను మండల విద్యాశాఖ అధికారులు బిబిఎస్ స్వరూప్, ఎస్. సుర్జాన్ అభినందనలు తెలిపారు.

భరోసా కల్పించేందుకే 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదిరెడ్డి వాసును ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకే 'భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టిడిపి నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా సంయుక్త పర్యవేక్షణలో, 15వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కొడమళ్ల శ్రీనివాస్, నగర ట్రేడర్స్ సెల్ అధ్యక్షులు రామినీడి మస్తాన్ చౌదరి తదితరుల ఆధ్వర్యంలో 15వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ - ఆదిరెడ్డితో అడుగేద్దాం 22వ రోజు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినీ మ్యానిఫెస్టో, మహాశక్తి కరపత్రాలు అందచేసి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రాభివద్ధిని మరిచి టిడిపి నాయకులపై దాడులు, అరెస్టులు, భవనాల కూల్చివేతలు, ప్రశ్నించే వారిని అరెస్టు చేయించడం వంటి కార్యక్రమాలను చేస్తోందని మండిపడ్డారు. వైసిపి సర్కార్ నిరంకుశ పాలన సాగిస్తూ ప్రజల జేబులను గుల్ల చేస్తోందని ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్నులు, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడిన 'మీసాల'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మీసాలకు నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

తన జీవితాంతం పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకుడు మీసాల సత్యనారాయణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. సిపిఐ సీనియర్ నాయకుడు మీసాల సత్యనారాయణ నాలుగో వర్ధంతి కార్యక్రమం సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మీసాల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సామ్రాజ్యవాద విషసంస్కృతి యువత మెదడులో చొచ్చుకు పోతున్న తరుణంలో పార్టీ శ్రేణులు మార్క్సిజం, లెనినిజం పట్ల యువత ఆకర్షితులయ్యే విధంగా కృషి చేయడం ద్వారానే మీసాల వంటి అమరువీరులకు నిజమైన నివాళి అర్పించిన వారమౌతామని అన్నారు. రాజమహేంద్రవరం నగరంలో కార్మిక సంఘాలను నిర్మించడంలో మీసాల కృషి మరువలేమన్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ నాయకులు కోండ్రపు రాంబాబు, కొండలరావు, పెంట దేవుడు బాబు, కాళ్ళ అప్పలనాయుడు, వెంకట్రావు, ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇక బిక్షాటనే దిక్కు...

-మండల పరిషత్ సమావేశంలో సర్పంచ్ ఆవేదన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలోని కైలాసగిరికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించకపోతే బిక్షాటన చేయక తప్పదని సింగవరం సర్పంచ్ సంగన చిన పోసియ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి గుర్రాల జ్యోస్నా అధ్యక్షతన సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సింగవరం సర్పంచ్ మాట్లాడుతూ తన ప్రమేయం లేకుండా గ్రామ వైసిపి నాయకులు ఉపాధి నిధులతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రథమ పౌరుడి విధులు తెలపాలని ఎంపీడీవో రమేష్‌ను కోరారు. పది గ్రామాల ప్రజలు వినియోగిస్తున్న సీతానగరం కైలాసగిరికి విద్యుత్ పునరుద్ధరణ చేయాలని కోరారు. లేని పక్షంలో గ్రామంలో బిక్షాటన చేయక తప్పదని సంగన చినపోసియ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజాధనం వినియోగం, పనుల అంచనాలు, ఖర్చులు వివరాలు పూర్తిగా చర్చించకుండానే సమావేశం ముగిసిపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ సిబ్బంది, మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

గోపాలపురం ఎస్‌ఐగా సతీష్ కుమార్

ప్రజాశక్తి- గోపాలపురం

ఎస్ఐ కర్రి సతీష్‌కుమార్

గోపాలపురం ఎస్‌ఐగా కర్రి సతీష్‌కుమార్ బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పించినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోడిపందాలు, పేకాట, దొంగతనాలు, మహిళలపై దాడులు జరగకుండా నియం త్రించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

కరపత్రాలతో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

'బాబుతోనే అభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి- గోకవరం

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్వారానే సాధ్యమని టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడపా భారత్ బాబు అన్నారు. సోమవారం కామరాజుపేట గ్రామంలో ఆడపా భరత్ బాబు ఆధ్వర్యంలో టిడిపి భవిష్యత్తు గ్యారంటీ మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేశారు. పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి సామాన్య ప్రజలకు ఉపాధి లేకుండా చేసిందని, ఇసుక మాఫియా, ప్రజలుకి ఇసుక అందుబాటులో లేకుండా చేసిందన్నారు. విద్యుత్ చార్జీలు 8 సార్లు పెంచి సామాన్యుల జీవితాలపై భారం మోపిందని తెలిపారు. మహిళలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు మహాసక్తి పథకాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కంచుమర్తి రాఘువ, పాలూరి బోసుబాబు, ఆడప బంగారుబాబు, ఈది అశోకు, గునుపే భరత్, నలమహారాజు, పోసిన ప్రసాద్, నున్నం రాంబాబు, మండిగ గంగాధర్, బాలాజీ ,గుండా శివప్రసాద్, విడుదల అర్జున్ రావు, బడిరెడ్డి బాబి, రవి కే రాజు, మహిళలు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
వేమగిరితోట, కడియం మండలం
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ఎ.విజయలక్ష్మి
M.A.,M.A., M.A., M.Ed.,
జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

శిరీషకుమారికి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు

ప్రజాశక్తి- కోరుకొండ

కోరుకొండ మండలం గాడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పిట్టా శిరీషకుమారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. ఆమె 1998 ఆగస్టు 15న గాడాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా చేరారు. అప్పటి నుంచి దాదాపు 25 ఏళ్లుగా విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో తెలుగు భాషా బోధన చేస్తున్నారు. 2009 కరోనా సమయంలో విద్యార్థులకు జూమ్ క్లాస్‌లు నిర్వహించి పాఠాలు చెప్పారు. వారి కోసం 'శిరీష లెసన్స్' అనే యూట్యూబ్ ఛానల్ ప్రారంభించారు. నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తెలుగు పాఠాలు రూపొందించి బోధించారు. శిరీష కుమారి యూట్యూబ్ పాఠాలు విన్న ఎపి ఎస్‌సిఇఆర్‌టి వారు దీక్ష యాప్‌లో పాఠాలను తయారు చేసే బాధ్యతను అప్పగించారు. దీక్ష యాప్‌లో దాదాపు 48 వీడియోలు వరకు ఆరు, ఏడు తరగతుల్లో రూపొందించారు. తర్వాత కాలంలో 8వ తరగతి పాఠ్య పుస్తక రచయితగా ఎంపికయ్యారు. ఈ సేవలకు ప్రభుత్వం శిరీషకుమారి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
దుళ్ల, కడియం మండలం
ఎందరెందరో్న ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుతూ తానుమాత్రం
అదే స్థాయిలో ఉంటూ ఆనందపడుతూ.., ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రుల
తరువాత స్థానాన్ని బాధ్యతగా చేపట్టి తోటి ఉపాధ్యాయులందరికి
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ..,
పి.సంధ్యారాణి, జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అక్షరం ఆలయం..
అక్షరం ఆయుధం..
అక్షరం ఆశయం..
అక్షరం అక్షయం...
అక్షరాలను సేద్యం చేస్తున్న
గురువులకు
గురుపూజోత్సవ శుభాకాంక్షలు...
కె.హేమ సుందరరావు
ఎస్.జి.టి.,
పెయ్యల వీరభద్రరావు
ప్రధానోపాధ్యాయులు
మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల
మానేపల్లి (మెయిన్), పి.గన్నవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే : సూర్యనారాయణమూర్తి

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే అని మానేపల్లి బాలికల హైస్కూల్ హెచ్ఎం కెవి.సూర్యనారాయణమూర్తి అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మంచి పనులకు పునాది, క్రమశిక్షణ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ద్వారా మాత్రమే లభిస్తుందన్నారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉత్తమమైన వ్యక్తిని తయారు చేయడమే విద్య పరమార్థం అని పేర్కొన్నారు. చీమను చూసి క్రమశిక్షణ, భూమిని చూసి ఓర్పు, ఉపాధ్యాయుని చూసి ఎదుగుదల, సుగుణాలు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

విజ్ఞాన కాంతులు నింపేది విద్యే : వీరభద్రరావు

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

అజ్ఞానాన్ని తొలగించి.. విజ్ఞాన కాంతులు నింపేది విద్య మాత్రమేనని మానేపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పెయ్యల వీరభద్రరావు అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యకు బాటలు వేస్తుందన్నారు. విద్యతో పాటు విద్యార్థులు విచక్షణ కూడా నేర్చుకోవాలన్నారు. ఆ విచక్షణే మంచి మార్గం వైపు నడిపిస్తుందన్నారు. ఈ విచక్షణ పాఠ్యపుస్తకాల్లో ఉండదని, ఉపాధ్యాయుల నుంచి నేర్చుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
టి.ఎస్.పి. & బి.టి.ఆర్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మురమండ, కడియం మండలం
అత్యుత్తమ సమాజ
నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షలో..
ఉన్నత విలువలతో అత్యుత్తమ క్రమశిక్షణతో
రేపటి పౌరులను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయినీ,
ఉపాధ్యాయులకు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శాభాకాంక్షలు
బి.సుధ
జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉత్తమమైన వ్యక్తిని
తయారు చేయడమే పరమార్థం.
అది గొప్ప ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది.
బడి, బాధ్యత, భవిష్యత్తును
పరిచయం చేస్తున్న
తోటి ఉపాధ్యాయులందరికీ
శుభాకాంక్షలు...
సహచర ఉపాధ్యాయులు
మరియు సిబ్బంది
కె.వి.సూర్యనారాయణమూర్తి
ప్రధానోపాధ్యాయులు
జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల
మానేపల్లి, పి.గన్నవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

బోధనోపకరణాలతో మహాలక్ష్మి

'ప్రయివేటు'కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు మహాలక్ష్మి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు అందుతుందని కొనపాపపేట మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుడుపూడి మహాలక్ష్మి తెలిపారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా కుడిపూడి మహాలక్ష్మి మాస్టర్ ఎంపిక కావడం పట్ల తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. 23 ఏళ్లుగా ఆయన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. 200 మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేశారు. బోధనా వృత్తిలో వస్తున్న నూతన పోకడలను ఎప్పటికప్పుడు అవపోసనపట్టి విద్యార్థులకు పాఠ్యాంశాలను సరళ పద్ధతిలో బోధించడానికి నూతన బోధనా పరికరాలు రూపొందిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కాబట్టే అనేక సందర్భాల్లో ఎన్నో అవార్డులు, సన్మానాలు పొందారు. ఇటీవల కాలంలో పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు మాస్టర్ దంపతులను సన్మానించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2023 సంవత్సరానికి ఆయన కాకినాడ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కుడిపూడి మహాలక్ష్మి మాస్టారుకు ఎంఇఒ-1 బి.వేణుగోపాల్, ఎంఇఒ-2 జి.పైడిరాజులతో పాటు సహోపాధ్యాయులు కె.శేషారెడ్డి, కె.ఉమాదుర్గారెడ్డి, టి.సూర్యగంగాధర్‌రెడ్డి, బి.రామచంద్రరావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

భార్య సహకారం మరువలేను : మహాలక్ష్మి

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు రావడం వెనుక నా భార్య కెవివి.లక్ష్మి సహకారం ఎంతో ఉంది. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే సమయంలో పాఠశాల నుంచి ఆలస్యంగా వచ్చినప్పటికీ ఆమె సహకరించేది. పాఠశాలకు సెలవుల సమయంలో ఇంటి వద్దే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేవాడిని. ఆ సందర్భంలోనూ నాకు సహాయ సహకారాలు అందించేంది. ఆమెతో పాటూ తోటి ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ వార్డు దక్కింది.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జి.వి.కె. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
జేగురుపాడు, కడియం మండలం
విద్యకునేర్పి విజ్ఞానం, వివేకం నింపిన నాగరికత నేర్పించి,
మన జీవితానికి అర్థం తెలిపి, మనకు విలువలను
పెంచి మన జీవితంలో మానవత్వపు వెలుగులు నింపిన తోటి
ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు
మందపల్లి సురేష్, జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
కడియపులంక, కడియం మండలం
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షలో..
ఉన్నత విలువలతో అత్యుత్తమ క్రమశిక్షణతో
రేపటి పౌరులను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయినీ,
ఉపాధ్యాయులకు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శాభాకాంక్షలు
కె.జయలక్ష్మి
జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
బి.ఎస్.ఎన్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
వీరవరం, కడియం మండలం
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి
ఎదిగిన గొప్ప తత్వవేత్త
డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని
విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎన్.పి.కె.విశ్వనాధం
జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
ఎ.వి.ఆర్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
కడియం, కడియం మండలం
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షలో..
ఉన్నత విలువలతో అత్యుత్తమ క్రమశిక్షణతో
రేపటి పౌరులను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయినీ,
ఉపాధ్యాయులకు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శాభాకాంక్షలు
టి.సత్యనారాయణ
జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

నేడు ఆనం కళాకేంద్రంలో ఉపాధ్యాయులు దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం 9 గంటలకు ఆనం కళాకేంద్రంలో జరుగుతాయని డిఇఒ ఎస్.అబ్రహాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ, హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ రామ్, కలెక్టర్ డాక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఎలు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు అవార్డులను ప్రదానం చేస్తారన్నారు. ఎంఇఒలు, ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు, ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విజేత హైస్కూల్ కరస్పాండెంట్‌కు అవార్డు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడిలోనే శ్రీవిజేత హైస్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి మేరిటేరియస్-2023 అవార్డును ఫిలాంత్రోఫిక్ సొసైటీ అందించింది. డిఇఒ అబ్రహాం ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన నుంచి విజయలక్ష్మి అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, గూటం స్వామి, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు రాజా యోనా, చిలుకూరి శ్రీనివాస్, ఎస్‌కె.వలీ, తదితరులు పాల్గొన్నారు.

అవార్డును అందుకుంటున్న విజయలక్ష్మి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీ రామా పబ్లిక్ స్కూల్
Rec. by Govt. of A.P. (1 to 10th)
SAMANASA, AMALAPURAM MANDAL
Ph: 8500861212, 9705722567
అందరికీ అందుబాటులో అసలైన విద్య...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని
విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
పి.ఎల్.గణేష్
MA, MA Gold Medalist, B.Ed.,
ప్రిన్సిపాల్ మరియు
UPSF స్టేట్ కన్వీనర్
ఏ తరగతి వారికైనా ఫీజు సంవత్సరానికి
కేవలం 7000 రూ॥ మాత్రమే
బుక్స్, బేగ్ ఉచితం
పి.నాగలక్ష్మి
D.Ed.,
వైస్ ప్రిన్సిపాల్

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని
విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న
ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు...
అయోధ్యుల పద్మ రాజేంద్రకుమార్
రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్
మునిసిపల్ హైస్కూల్, అయోధ్యారాంపురం, సామర్లకోట

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
లాలాచెరువు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల
చౌడేశ్వర నగర్, లాలాచెరువు, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా
విద్యను నేర్పి విజ్ఞానం
వివేకం నింపిన, నాగరికత నేర్పించి
మన జీవితానికి అర్థం తెలిపి మన విలువలను
పెంచి మన జీవితంలో మానవత్వపు
వెలుగులు నింపిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..,
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు
మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు
ఎ.మల్లేశ్వరరావు
జి.హెచ్.ఎం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని
విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న
ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు...
గవర్నమెంటు ప్రైమరీ స్కూల్ (డి.ఎన్.టి)
జగ్గంపేట, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
మరియు సిబ్బంది
గురాన సత్యనారాయణ
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జగ్గంపేట

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని
విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న
ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు...
తాండ్ర శ్యాంసుందర్
గెజిటెడ్ హెడ్‌మాస్టర్
శ్రీ తోట గోపాలకృష్ణ మునిసిపల్ హైస్కూల్, సామర్లకోట

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అధ్యయనం ! అధ్యాపనం !! సామాజిక స్పృహ !!!
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
Govt. Recg. G.O.M.S. No. 15, Edn. Dt. 13-1-88 (Regd. No. 109)
Joint Staff Council Permanent Membership G.O.M.S. No. 287, Dt. 9-7-97
రాజానగరం మండల శాఖ, తూ॥గో॥జిల్లా (ఆం.ప్ర.)
పునాది శాఖలు

		UTF MPP UPS వెలుగుబంద శాఖ	UTF MPP UPS సీతారాంపురం శాఖ
UTF MPP UPS ఫరిజల్లిపేట శాఖ	UTF MPP UPS ముక్కినాడ శాఖ	UTF MPP UPS రాధేయపాలెం శాఖ	UTF GOVT UPS శ్రీరాంపురం శాఖ
UTF MPP UPS నామవరం శాఖ	UTF ZPP HS కానవరం శాఖ	UTF ZPP HS రాజానగరం శాఖ	UTF ZPP HS కలవచర్ల శాఖ
UTF ZPP HS పల్లకడియం శాఖ	UTF ZPP HS నరేంద్రపురం శాఖ	UTF ZPP HS పాలచర్ల శాఖ	UTF ZPP HS లాలాచెరువు శాఖ
UTF ZPP HS దివాన్‌చెరువు శాఖ	UTF ZPP HS చక్రద్వారబంధం శాఖ	UTF ZPP HS శ్రీకృష్ణపట్నం శాఖ	UTF ZPP HS పుణ్యక్షేత్రం శాఖ
UTF ZPP HS పాతతుంగపాడు శాఖ	UTF ZPP HS తోకాడ శాఖ	UTF ZPP HS జి.యర్రంపాలెం శాఖ	UTF ZPP HS సంపతనగరం శాఖ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మాధవరాయుడుపాలెం, కడియం మండలం
అక్షరం ఆలయం.. అక్షరం ఆయుధం
అక్షరం ఆశయం... అక్షరం అక్షయం
అక్షరాలను సేద్యం చేస్తున్న ఉపాధ్యాయినీ,
ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఇ.వి.వి.ఎస్.ఆర్.ప్రసాదరావు
జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే రాష్ట్ర స్థాయి
ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న
సందర్భముగా శుభాకాంక్షలు...
ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది
అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు
శ్రీ పి.వీర్రాజు గారు
గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల &
బాలికల జూనియర్ కళాశాల
చాగల్లు, తూర్పుగోదావరి జిల్లా
పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ & సభ్యులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
గురువులు సురతరులు
గురువులు కల్పవృక్షం వంటి వారు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను
ఆదర్శంగా తీసుకొని
విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న
ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్
ప్రాథమిక
పాఠశాల
మురారి-3, గండేపల్లి మండలం
కాకినాడ జిల్లా
శ్రీమతి చెక్కా లక్ష్మీదేవి
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
మురారి-3, గండేపల్లి మండలం
కాకినాడ జిల్లా
మరియు సిబ్బంది